302706

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ప్రముఖ మాసపత్రిక
భారతి
చదవండి!

ఆంధ్రపత్రిక

Regd H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 44

ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగాను,నమ్మకముగాను తయారుచేయు సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము
చింతలూరు,
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.
బ్రాంచి:- 501 మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

విజయవాడ, సోమవారం 15-5-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు; 12 పైసలు

పౌరుషుడ్పష్ట్యా ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాలు కొన్ని మూసివేత

బందరు సభలో విద్యామంత్రి శ్రీ వీరరాఘవులు ప్రకటన

విద్యాశాఖలో కొన్ని ఉద్యోగాలు రద్దు

కొందరి హోదాల తగ్గింపు సంభవమట

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) బందరు, మే 14:

"పౌరుషుపేరిట ప్రభుత్వం పదిశాతం తగ్గింపు విధానంలో మంజూరైవున్న ఉపాధ్యాయులను ఎవ్వరిని తొలగించడం జరగదు. కొత్తవారి నియామకం కూడా ఉండదు. అయితే కొన్ని ఉపాధ్యాయుల శిక్షణా పాఠశాలలు మూసివేయడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో ఉపాధ్యాయుల హోదాలు తగ్గించే అవకాశాలు ఉన్నాయి" అని విద్యా మంత్రి శ్రీ తాళ్లపల్లి వీరరాఘవులు నేడిచ్చట ప్రకటించారు.

విద్యాశాఖలోని కొన్ని ఉద్యోగాలను రద్దు చేయడంతోపాటు కొందరి హోదాలు తగ్గించడం జరుగుతుందని కూడా విద్యా మంత్రి చెప్పారు. నేటి మధ్యాహ్నము ఇక్కడికి ఎనిమిది మైళ్ల దూరంలో మంతెనవారిపాలెం సముద్ర తీరంలో కృష్ణాజిల్లా టీచర్స్‌గిల్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఉపాధ్యాయ గిల్డ్ తృతీయ వార్షిక సమావేశానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

జిల్లాసమితి చైర్మన్ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. పి. సి. సి. ప్రెసిడెంటు కాకాని వెంకటరత్నం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజ్యసభ సభ్యులు కె. పూర్ణచంద్రమిశ్రా, జనరల్ సెక్రటరీ నడుపల్లి రాజగోపాలరావు ప్రసంగించారు. ప్రారంభంలో గిల్డ్ అధ్యక్షులు శ్రీ రావులింగమూర్తి స్వాగతం చెప్పగా మంత్రి, పి.సి.సి. అధ్యక్షులు స్వీయ పత్రాలను సమర్పించారు.

వల్లభనేని ప్రభాకరరావు వందనసమర్పణ చేశారు.

—:o:—

కాపుకోటిస్వామి మంత్రుల సందర్శన

విజయవాడ, మే 14: జగద్గురు శ్రీకంచి కామకోటి స్వామి వారు పీఠం అధిష్ఠించి 60 సంవత్సరాలు అవటంతో యిక్కడ జరుపుకుంటున్న వజ్రోత్సవ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు యీ రోజు ఉదయం యిక్కడ లబ్బీపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీ శంకరస్వామి వారిని దర్శించి తమ అభినందనలు సమర్పించారు.

స్వతంత్ర పార్టీ సమస్యలు

విజయవాడలో చర్చలు

విజయవాడ, మే 14— విజయవాడలో జరుగుతున్న స్వతంత్ర పార్టీ కార్యక్రమం ఈ రోజు ఉదయం విజయవాడ పట్టణ కార్యకర్తల సమావేశంతో ప్రారంభమయింది.

రాష్ట్రకార్యకర్తలసమావేశం,రాష్ట్రకార్యవర్గ, జనరల్ కౌన్సిలు సమావేశాలు కూడా ఈ రెండు రోజులలో జరుగుతున్నాయి.

కేంద్రంలోను, రాష్ట్రంలోను కూడా స్వతంత్ర పార్టీ అధికార ప్రతిపక్షంగా రూపొందాలని జన సంఘ, స్వతంత్ర అభ్యర్థులలో సంప్రదింపులు జరుగుతున్న ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోను, విజయవాడ పట్టణంలో స్వతంత్ర పార్టీని పటిష్ఠం చేయటానికి ఏర్పాటు చేయబడ్డ ఈ సమావేశాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తారుతోంది.

అఖిలభారత స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ ఎన్. జి. రంగా, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న ఇక్కడికి విచ్చేశారు. శ్రీ రంగా ఈ మధ్యాహ్నం 2 గంటలకు విశాఖపట్టణంనుండి విమానంలో గన్నవరం విచ్చేశారు. అక్కడ శ్రీయుతులు లచ్చన్న, జి. పాపుమంతరావు, సుందర నృసింహనారాయణ, వెంకటేశ్వరరెడ్డి ప్రభృతులు స్వాగతం యిచ్చారు. ఇంతకుముందు విజయవాడ పట్టణంలో ఉభయ అసెంబ్లీ నియోజకవర్గాలకు చేర్పేరు కమిటీలు వున్నాయి. విజయవాడ (తూర్పు) కమిటికి శ్రీ కాసిచేని వెంకయ్య అధ్యక్షులు. విజయవాడ (పశ్చిమ) కమిటికి శ్రీ కాట్రగడ్డ సీతారామయ్య అధ్యక్షులు.

ఈ ఉదయం జరిగిన సమావేశంలో విజయవాడ పట్టణానికి అంతకు ఒకే కమిటి ఉండటం బాగుంటుందని అభిప్రాయంవ్యక్తం చేయబడింది.

సభ్యత్వం ఎక్కువగా చేర్పించాలని తీర్మానించబడింది. అఖిలభారత పార్టీ నిర్ణయించిన ప్రకారం సభ్యత్వానికి గడువు జులై 15 వరకు వుంది. అప్పటికి చేరిన సభ్యులనుండి ఎన్నికలు జరిగి కమిటి ఏర్పడగలదని ఈ సమావేశంలో స్పష్టం చేయబడింది.

సాయంత్రం 4 గంటలకు శ్రీ పాపుమంతరావు గ్రంథాలయంలో జరిగిన ప్రదేశ స్వతంత్ర పార్టీ కార్యకర్తల సమావేశానికి శ్రీ రంగా హాజరైనారు.

బస్సు ప్రమాదం

14 మంది మృతి

బీజాపూర్, మే 14: దాబజేశ్వర్ సమీపంలో నిన్న సాయంత్రం సంభవించిన బస్సు ప్రమాదంలో 14 మంది మరణించారు. మరి ఆరుగురి పరిస్థితి విషమంగాఉంది.

జాంకిడి వెళ్లే రాష్ట్ర రవాణాబస్సులో సుమారు 5 గంటలకు నిప్పు అంటుకున్నది. భయపడిన డ్రయివరు స్టీరింగు కంట్రోలును కోల్పోయాడు. బస్సు చెట్టుకు ఢీకొన్నది. అక్కడ నుంచున్న బాలుడు మరణించాడు. బస్సు మండుతున్నది. గాయపడిన వారిని జిల్లా ఆసుపత్రిలో చేర్చారు.

డిప్యూటీ కమిషనర్, సీనియర్ సూపరింటెండెంట్ ప్రమాద స్థలానికి దర్యాప్తుకు వెళ్లారు.

నీటిపారుదల పథకాల గరిష్ఠ పరిమితి పెంపు

రాష్ట్రప్రభుత్వంచే కేంద్రానికి గట్టి విజ్ఞప్తి: మంత్రి సిద్ధారెడ్డి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 14: పర్యతరగతి నీటిపారుదల పథకాలకు ఇప్పుడున్న గరిష్ఠ పరిమితి 2 కోట్ల రూపాయలను మీడియం కోట్లకు, చిన్న తరగతి పథకాలపైన గరిష్ఠ పరిమితి 15 లక్షల రూపాయలను 25 లక్షల రూపాయలకు పెంచవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరింది.

ఆంధ్రపత్రికప్రతినిధితో జరిపినగోష్ఠిలో రాష్ట్ర నీటిపారుదలశాఖమంత్రి శ్రీ సిద్ధారెడ్డి ఈ విషయాన్ని వెల్లడిచేశారు.

భారీ ప్రాజెక్టులను కేంద్రం చేపట్టవలసిన అగత్యం గురించి ఇటువల రాష్ట్ర నీరుపారుదలశాఖ మంత్రుల సభలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు కేంద్రానికి గట్టిగా చెప్పారని ఆయన అన్నారు. నాగార్జునసాగర్, గండక్ (బీహార్) వంటి ప్రాజెక్టులకు కేంద్రం ఇతోధిక సహాయం చేయవలసిన అగత్యాన్నికూడా వారు నొక్కి వక్కాణించారట.

నీటిపారుదల సంఘం ఏర్పాటుచేసేముందు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించాలనికూడా శ్రీ సిద్ధారెడ్డి చెప్పారు. ఇది వరకటి అనుభవాన్నిబట్టి ఇట్టి సంఘం పరిమితించే సమస్యలకంటే, తయారుచేసే సమస్యలే ఎక్కువగా ఉంటాయి. అందుచేత కేంద్రం ఈ విషయంలో తొందరపాటు చర్య తీసుకొనరాదని ఆయన అన్నారు.

నీటిపారుదల పథకాల అమలువలనే ఆహార సమస్య పరిష్కారం కాగలదు కాబట్టి, వీటికే కేటాయించిన మొత్తాలలో కోత ఉండరాదని మంత్రులు పేర్కొన్నారు.

సాధారణ విద్యుత్ గ్రిడ్ ఏర్పాటు గురించి ఆలోచన ప్రస్తావించి, విద్యుత్‌లో విభేదాలున్న రాష్ట్రాలు దానిలోటు రాష్ట్రాలకు అమ్మి తద్వారా లాభం పొందటానికి ప్రయత్నించరాదని జాతీయ రహదారుల నిర్మాణం వలెనే, పెద్ద ట్రాన్స్మిషన్‌ల ఏర్పాటుకుకూడా కేంద్రం ప్రాధాన్యం ఇస్తానని శ్రీ సిద్ధారెడ్డి పేర్కొన్నారు.

ఢిల్లీలో రాష్ట్రాల నీటిపారుదలమంత్రుల సమావేశంలో పాల్గొని శ్రీ సిద్ధారెడ్డి నేడే హైదరాబాద్ తిరిగివచ్చారు. రేపు విజయవాడలో ఆయన విజయవాడ వెడతారు. ఆయన వెంట చీఫ్ ఇంజనీరు శ్రీమల్లారెడ్డికూడా ఉంటారు.

తమ విజయవాడ పర్యటనలో కాల్వలలో పండ్రు తొలగింపు పనిని తాము తనిఖీచేయగల మని మంత్రి చెప్పారు.

పండ్రుమట్టి తొలగింపుకై ఈ సంవత్సరం 40 లక్షల రూపాయలు కేటాయించామనీ, విజయవాడలో కాల్వలలో పండ్రు తొలగింపు కాల్వల నిర్వహణకై ఆరు లక్షల రూపాయలు కేటాయించామనీ శ్రీ సిద్ధారెడ్డి చెప్పారు. మే 1వ ప్రారంభమైన ఈ కార్యక్రమం మే 15వ పూర్తికాగలదని ఆయన అన్నారు.

—:o:—

కొత్తరకం మొక్కజొన్నలు

న్యూఢిల్లీ, మే 14: సంకరజాతి అంటే అధికఫలసాయాన్ని ఇచ్చేకొత్తరకం మొక్కజొన్నవిత్తనాలను పరిశోధనా సంస్థవారు ప్రవేశపెట్టారు.

జమ్మూ, అంబర్, కసౌర్, విజయ్, విక్రమ్ సోనాలు అనే రకాలు వేస్తే, ప్రయోగాత్మక చర్యలలో ఈ రకాలు ఎకరానికి 70 నుంచి 80 మన్నులవరకు ఫలసాయాన్ని ఇచ్చాయి.

ఇవి తెగుళ్ళనుంచి తట్టుకోవడానికి లచనైనట్టివి కలిగి ఉంటాయి. పర్యావరణాన్ని కూడా తట్టుకో గలుగుతాయి.

ఆంధ్రప్రదేశ్‌లో అంబర్, జమ్మూ రకాలు పండించడానికి వీలు ఉంటుంది.

ధేబర్ మళ్లీ కాంగ్రెసు అధ్యక్షుడయ్యే సూచన

ఇందిరాగాంధీ అనుయాయులయత్నం

న్యూఢిల్లీ, మే 14

కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్‌ను తిరిగి పార్టీ అధినేతగా తీసుకురావాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అనుయాయులు తెరవెనుక ప్రచారం ప్రారంభించారు. మూడవ పరువు అధ్యక్షులుగా ఉండడానికి శ్రీ కామరాజు ఇష్టపడకపోవడమే ఇందుకు కారణం.

శ్రీ దేబర్‌తో ప్రధాన మంత్రి ఎలాంటి, ఇబ్బంది లేకుండా వ్యవహరించగలగుతారనీ అందువలే శ్రీమతి గాంధి అనుయాయులు ఈ ప్రచారం ప్రారంభించారనీ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పాత్యవుత్కాలవల్లించే వారి కోపకు చెందినవారు కాకపోయినా, శ్రీ దేబర్ "పట్టుదలగల సోషలిస్టు" అనీ, శ్రీమతి గాంధి మంత్రివర్గం అనుసరించే ముఖ్యమైన విధానాలతో ఆయన సహకారానికి రాగలుగుతారనీ కూడా వారు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుత పరిస్థితి ఇందుకు విరుద్ధంగా వున్నది. పైకిలేదని చెబుతూనే ఉన్నా, ప్రధాన మంత్రి, కాంగ్రెసు అధ్యక్షుడు మధ్య ముఖ్య విషయాలపై ఒకరితో ఒకరు ఏకీభవించలేకపోతున్నారు. పార్టీ దక్షిణానికి వెళ్లి భిన్నాభిన్నమైన కాంగ్రెసు పార్టీని పునర్నిర్మించుకునేందుకు కృషి చేయడం మంచిదన్న భావం శ్రీ కామరాజుకు కలిగించేంతగా ఈ అభిప్రాయ బేధాలు వృద్ధి చెందినట్లు తెలియవచ్చింది.

పార్టీకి, మంత్రి వర్గానికి మధ్య సన్నిహిత సంబంధాలు అవసరమనీ, ప్రస్తుతం న్యూఢిల్లీలోని కాంగ్రెసు ప్రధాన కార్యాలయంలో ఉన్న వ్యవస్థతో అలాంటి సమైకృత సాధ్యం కాదనీ శ్రీ దేబర్‌ను తీసుకురావాలనుకుంటున్నవారుభావిస్తున్నారు.(నాన్ పో

విజయవాడలో రాధాకృష్ణన్

విజయవాడ, మే 14: రాష్ట్రపతి పదవి విరమించి మద్రాసు వెడుతున్న శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రయాణం చేసే ప్రత్యేక రైలు 15వ తేది సోమవారం ఉదయం 6 గంటలకు విజయవాడ స్టేషనుకు చేరుతుందని అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

బీహార్‌లో శాంతిభద్రతలు

రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం ఆందోళన

పాట్నా, మే 14—రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి దిగజారి పోతున్నందుకు బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిన్న ఆందోళనను వెలిబుచ్చింది.

కృత నిశ్చయంతో పనిచేసి బీహార్‌కు గలమంచి పేరును నిలబెట్టాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వ వైఖరిని విమర్శించింది. విద్యాదానం నిమ్నగించి విద్యార్థులు తమప్రాథమిక విధులను గుర్తించాలని కోరింది.

బీహార్ క్షామనిధికి నిజాం విరాళం

హైదరాబాద్, మే 14: బీహారు కాపు సహాయ సంఘానికి నిజాం నవాబు బ్రకత్ ఆలీఖాన్ 15000 రూపాయలను విరాళంగా ఇచ్చారు.

కాపుకోటిస్వామి శంకరుల వజ్రోత్సవం

విజయవాడ, మే 14— కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ జగద్గురు శంకరాచార్య చంద్రశేఖరేంద్ర స్వామి వారి పీఠాధిరోహణ వజ్రోత్సవం యీరోజు యిక్కడ లబ్బీపేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.

రైలులో విజయవాడ నుంచి హైదరాబాదుకు పాలసప్లయి

తొలి పాలటాంకర్‌కు ప్రారంభోత్సవం

విజయవాడ, మే 14:

విజయవాడనుండి హైదరాబాద్‌కు ప్రభుత్వ పాల ప్రాజెక్టు ఆధ్వర్యాన మొదటి రైలు పాలటాంకర్ యీ ఉదయం యిక్కడనుండి బయలుదేరింది. దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ సూపరింటెండెంటు శ్రీ పి. ఆర్. భోస్రా యీ టాంకర్‌ను సాగనంపారు.

పాలటాంకర్‌కు పసుపు కుంకుమ పెట్టి శ్రీ కొణకంచి సూర్యనారాయణ అర్చాని పూజా కార్యక్రమంనిర్వహించారు.

ఆంధ్ర ప్రభుత్వ పాల కమిషనర్ శ్రీ ప్రభాకరరావు శ్రీ భోస్రాకు పుష్పమాల సమర్పించి, హృదయ పూర్వక స్వాగతంయిచ్చి పాల టాంకర్‌ను వంపవలసిందిగా కోరారు.

సరిగా 6—15 నిమిషాలకు శ్రీ భోస్రా పచ్చజెండా గాపగా యీ పాల టాంకర్‌ను తీసుకొనిపోతున్న విజయవాడ—హైదరాబాద్ ప్యాసింజరు బయలుదేరింది.

ఈ టాంకర్ యీ సాయంత్రానికి హైదరాబాద్ చేరుతుంది. రేపు ఉదయం హైదరాబాద్‌లో యీ టాంకర్ పాల సరఫరా జరుగుతుంది.

ఈ ప్రారంభోత్సవానికి డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ టి. డి. పాటిల్‌తో, డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. పి. సింఘ్, డివిజనల్ ఇంజనీయరు శ్రీయుతులు పార్థసారథి, సూర్యనారాయణ్ డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీయర్ శ్రీ ఇయుపియర్స్ మొదలగు రైలే అధికారులు హాజరైనారు. పాల కమిషనర్ విజయా పాల ప్రాజెక్టు అధికారులెవ్వరు హాజరు కాక పోవటం కొంత ఆశ్చర్యంగా కనిపించినట్లు చెప్పబడుతోంది. పశ్చిమ గోదావరి జిల్లా పాలఉత్పత్తిదారుల ప్రతినిధి శ్రీజంగాల బ్బారావు హాజరై పాలకమిషనర్‌కు పుష్పమాల సమర్పించారు.

టాంకరు కదిలి వెళ్లిన తరువాత 'ఆంధ్రపత్రిక ప్రతినిధి' శ్రీ ప్రభాకరరావును కలుసుకొని యీ టాంకర్‌ను గురించిన పింది వివరాలు తెలుసుకున్నారు.

న్యూజిలాండులో తయారు చేసిన నాలుగు టాంకర్లను యీ పాల ప్రాజెక్టు అవసరాలకు తెప్పించారు. ఒక్కొక్క టాంకరు ఖరీదు 2 లక్షల రూపాయలు. 13500 లీటర్ల పాలు పడతాయి. తలా క్రమేపీ యీ నాలుగు పాల టాంకర్లు హైదరాబాద్‌లోకి వస్తాయి. హైదరాబాద్‌లో ఉదయం సాయంకాలం కూడా పాలు సరఫరా కాగలవు. క్రమేపీ రోడ్డు రవాణా ద్వారా పాల సరఫరాకు స్వస్తి చెప్పబడుతోంది. పాల టాంకరు రోజు 200 మైళ్ల పోవటం అంత సమంజసం కాదని, రోడ్డు రవాణా అంత అచ్చతనగా ఆధారపడటానికి వీలు లేదనిగా పుంటిన ముఖ్యంగా వర్షాకాలంలో పాల సరఫరాకు అంతరాయం కలుగుతుంది అన్నారు. ఈ రెండు సరఫరాలలో ఏవి చవుక అని ప్రశ్నిం

(మిగతా 2 వ పేజిలో)

ఢిల్లీలో నేపాల్ రాజ దంపతులు

న్యూఢిల్లీ, మే 14: నేపాల్ రాజు శ్రీ మహేంద్ర సతీసమేతుడై కలిసి ఐరోపా పర్యటనను ముగించుకొని ఖట్మండూ వెడుతూనే ఢిల్లీకి వచ్చారు.

నేటి ఉదయం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు. ఆ తర్వాత వారు రాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్‌ను కలుసుకున్నారు. వారితో కలిసి భోజనం చేశారు.

హైదరాబాద్ మేయరు ఎన్నిక

వచ్చే ఆగస్టులో నిర్వహణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 14: హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయరు శ్రీ మీర్ అక్బర్‌అలీఖాన్ పదవీకాలం ముగియనున్న నందున కొత్త మేయరు ఎన్నికవచ్చే ఆగస్టులో జరుగుతుంది.

మునిసిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం మేయరు డిప్యూటీ మేయర్లను సంవత్సరానొకసారి ఎన్నుకోవలసి ఉన్నది.

ఈసారి మేయరు డిప్యూటీ మేయరు ఎన్నికలు కొత్త రైలు—లాస్ ప్రకారము జరుగుతాయి. కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో పేర్లు ప్రతిపాదించడానికి బదులు ముందుగానే అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేయవలసి ఉన్నది.

ప్రస్తుత కార్పొరేషన్ అమలులో ఉన్న కాలంలో శ్రీసర్వీమీరాజు మేయరు. కార్పొరేషన్ అమలు కాలం నాలుగేళ్లు కావడంవల్ల కార్పొరేషన్ ఎన్నికలు 96 స్థానాలకు 1968 లో జరుగుతాయి.

ప్రస్తుతం కార్పొరేషన్‌లో కాంగ్రెసుకు 55, సుజ్జన్ -7, పీడీ ఎస్.సి.—2, పి.ఎస్.పి.—2, జనసంఘం—2, యు.సి., ఇండిపెండెంట్లు—26 సీట్లు ఉన్నాయి.

కాంగ్రెసుకు మెజారిటీ ఉన్నందున మేయరు డిప్యూటీ మేయరు పదవులకు కాంగ్రెసు అభ్యర్థులే ఎన్నికవుతారు.

—

హైదరాబాద్, మే 14: హిందూ జీవాదాయశాఖ, ధర్మాదాయ శాఖగా పేరుమార్చడానికి రాష్ట్రప్రభుత్వము నిర్ణయించింది.

తండ్రిపై తీర్పు వినడానికి వెళ్లిన పిల్లల దుర్మరణం

పాట్నా, మే 14: నిన్నటి తరానికి గాలిలో ఒక కుటుంబంలో ముగ్గురు పిల్లలు దురదృష్ట వశాత్తు దారుణమైన పరిస్థితిలో మృత్యువాత పడ్డారు.

ఈ పిల్లలు తల్లితోపాటు తండ్రిపై సంబంధించిన పాత్య కేసులో తీర్పు వినడానికి కోర్టుకు వెళ్లారు. తీర్పు చెప్పడానికి ముందు రూపాను ప్రారంభగా మడంలో ఈ పిల్లలు సమీపంలోని చెట్టు కిందకు చేరి మృత్యువాత పడ్డారు దురదృష్ట వంతులైన ఈ పిల్లలు అనువులుబాసే సమయంలోనే కోర్టువారు. వారితండ్రికి యావజ్జీవకారాగారవాసశిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు (యు.ఎన్.ఐ.)

కాంగ్రెసేతర పార్టీల మహాసభ: పాట్నాలో ప్రారంభం

పాట్నా, మే 14:

సూతంగా అఖిల భారత రాజకీయ పార్టీ నొకదానిని స్థాపించడానికి గల అవకాశాలను పరిశీలించడానికై కాంగ్రెసేతర పార్టీల మహాసభ నేడిచ్చట ప్రారంభమైనది.

ఈ మహాసభలో తొమ్మిది ప్రాంతీయ పార్టీల ప్రతినిధులు, ఏ పార్టీకి చెందని కొందరు వృద్ధ నాయకులు పాల్గొన్నారు.

మహాసభను బీహారు ముఖ్యమంత్రి శ్రీ మహామాయాప్రసాద్‌సిన్హా ప్రారంభించారు. మహాసభకు హాజరైనవారిలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ, పశ్చిమ బెంగాల్ ఆహారమంత్రి శ్రీ పి.సి. ఘోష్, మాజీ కేంద్రమంత్రి హుమయూన్‌కబీర్, శ్రీ మహారెండుబత్తాలుజుండార్, పశ్చిమ బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ హరేండ్రమజుంత్రా

కన్నూరులో తుఫాను

భీభత్సం: 12 గురు మృతి

పాట్నాలో ఒకరు, మాంఘీర్‌లో ముగ్గురు దుర్మరణం

కాన్పూరు, మే 14:

కాన్పూరులో నిన్న సాయంత్రం సంభవించిన పెను తుఫానులో 12 మంది చనిపోయినట్లు, సుమారు 100 మంది గాయపడినట్లు తెలుస్తున్నది.

గంటకు 200 మైళ్ల వేగంతో నగరంలో పెనుగాలి వీచింది. పెనుగాలితోపాటు వడగళ్ల వాన కురిసిందట. వడగళ్లు టెన్నిస్ బంతులంత ఉన్నవట.

కాన్పూరు నగరంలోను ఆ పరిసరాలలోను సంభవించిన ఈ పెనుతుఫాను, వడగళ్ల వాన ఈ ప్రాంతపు చరిత్రలో కనివినీ ఎరుగనంత ఘోరంగా ఉన్నదట.

తుఫాను తెచ్చిన భీభత్సం

ఈ పెనుతుఫానువలన నగరంలో విద్యుత్ తీగలు తెగిపోయాయి. విద్యుత్ స్థంభాలు కూలిపోయినవి. నగరంలంధకారబంధురం అయినది. టెలికమ్యూనికేషన్లు ధ్వంసం అయినవి. పంటలాది చెట్లు వేళ్లతోసహా పెకలించుకుపోయాయి. పాకలు తలకిందులయినవి, కొన్ని ఇళ్లకప్పులు ఎగిరిపోయాయి.

ఈ తుఫాను ఫలితంగా నగరపు వీధులలో చనిపోయిన పక్షుల కుప్పులు కుప్పులుగా పడి ఉన్నాయి. వాహనాల రాకపోకలు స్థంభించిపోయాయి.

తుఫాను ఉధృతం తగ్గిపోయిన పిమ్మట కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను అధికారులు పునరుద్ధరించగలిగారు.

సజీవంగా యిద్దరి ఖననం

ఈ తుఫానులో నగరంలో అనేక ఇళ్లు కూలిపోయినవి. ఆ శిథిలాలలోఇద్దరు సజీవంగా కూరుకుపోయినట్లు తెలుస్తున్నది.

విద్యుత్ ప్రవహిస్తున్న ఒక తీగను ముట్టుకున్నందువలన ఒక వ్యక్తి షాక్ తగిలి చనిపోయాడు.

జిల్లాకోర్టుకు క్రిమినల్ కేసు సంబంధంగా వచ్చిన ఇద్దరు బాలురు ఒక చెట్టు కూలగా మరణించారు.

వడగళ్లు ఏర్పడ్డందున బయటికొచ్చిన ఒక బాలుడు తలపై ఎగురుతూవచ్చిన ఒక రేకు పడగా అతడు మరణించాడు.

పాట్నాలో భీభత్సం: సైనికుని మృతి

పాట్నా, మే 14: పాట్నాజిల్లాలో గడచిన రాత్రి గంటకు 60 మైళ్లు వేగంతో వీచిన పెనుగాలి తుఫాను కారణంగా ఒక సైనికుడు మరణించినట్లు, మరో అయిదుగురు సైనికులు గాయపడినట్లు ఇక్కడకు అందిన వార్తలవలన తెలుస్తున్నది.

తుఫాను వచ్చే సమయానికి వారు సైనిక ట్రక్కులో ప్రయాణం చేస్తున్నారట.

పాట్నానగరంలో ఈ తుఫాను కారణంగా అనేక విద్యుత్ స్థంభాలు పడిపోయాయి. తీగలు తెగిపోయాయి. కొన్ని గంటలపాటు విద్యుత్ ప్రసారం ఆగిపోయింది.

మాంఘీర్ జిల్లాలో ముగ్గురి మృతి

పెడుతుఫాను మాంఘీర్‌జిల్లాగుండా ప్రయాణం చేసినప్పుడు ఆ భీభత్సంలో ముగ్గురు చనిపోయినట్లు, అనేకమందికి గాయాలు తగిలినట్లును తెలుస్తున్నది.

—:o:—

ఫెర్నాండజ్ ప్రభృతుల నిర్బంధం

కొద్ది గంటలపాటు: పాల ధర పెంపుదలకు నిరసన

బొంబాయి, మే 14: సెంట్రల్ బొంబాయిలో పరోలీపాడి కేంద్రంనుంచి బయటకు వస్తున్న పాల వ్యానులను అటకాయించడానికి యత్నించినందుకు నేటి ఉదయం కొద్ది గంటల పాటు నూరు మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ జార్జి ఫెర్నాండజ్, శాసన సభ్యుడు డాక్టర్ టత్తా సామంత్‌లు కూడా కస్టడీలోకి తీసుకున్న వారిలో ఉన్నారు.

పాడి క్షేత్రం ముందు నేటి ప్రాతఃకాలం శ్రీ ఫెర్నాండజ్ నాయకత్వంలో అయిదు వందమంది ఎస్. ఎస్. పి కార్య కర్తలు పికెటింగ్ ప్రారంభించారు. పాలధర పెంపుదలకు నిరసనగా ఈ చర్య తీసుకోవాలని ఎస్. ఎస్. పి. అ పిలుపు ఇచ్చింది.

పాల వ్యానులు బయలు దేరడానికి సిద్ధం కాగానే పోలీసులు ప్రదర్శకులను పాడి కేంద్రం గేటుకు దూరంగా ఉంచారు. రోజూ పాలవంపకానికి 70 వ్యానులు బయలుదేరుతాయి.

ప్రదర్శకులను నిర్బంధించిన అనంతరం పాలవ్యానులు హుమూలాంగా బయలుదేరాయి. ప్రదర్శకులు ఎవరి దోవన వారు వెళ్ళారు.

—:o:—

శ్రీనగర్‌లో ఇందిరాగాంధి

అయిదు రోజులు విశ్రాంతి

శ్రీనగర్, మే 14—ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, అయిదు రోజులు విశ్రాంతి తీసుకోనడానికిగాను నేడు ఇక్కడికి రాగానే ఘనమైన స్వాగతం ఇచ్చారు. ఆమె వెంట కేంద్ర కుమారుడు రాజీవ్ కూడా వున్నాడు.

విమానాశ్రయానికి గవర్నరు, ముఖ్యమంత్రి, మంత్రులు, సైన్యాధికారులతోపాటు సుమారువేల మంది కాంగ్రెసు కార్యకర్తలు, వెయ్యిమంది మహిళా కాంగ్రెస్ సభ్యులు స్వాగతం చెప్పారు.

ఆమె ఇక్కడ పండగా అధికార నివాసకూలు దగ్గరకు పోలీసు పహారా ఏర్పాటు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వానికి

ఆలూరు ప్రజల అల్టిమేటమ్

కర్నూలు, మే 14: తమ గ్రామంలో పంచనీటి కొరత నివారణకు 15 రోజులలోగా సత్వర చర్యలు గైకొనకపోతే తాలూకా ఆఫీసు ముందు సత్యాగ్రహం చేయగలమని ఆలూరు తాలూకా ప్రజలు ప్రభుత్వానికి అంతిమ హెచ్చరిక చేశారు.

గత గురువారము ఆలూరు తాలూకాకు చెందిన వివిధ గ్రామాల ప్రముఖులు 400 మంది జరిపిన ఒక సమావేశంలో, ముప్పయి గ్రామాలకు అవసరమైన సహాయం చేసేందుకు ప్రభుత్వం [illegible] చేయించాలని తీర్మానం చేశారు.

కాంగ్రెసేతర పార్టీల మహాసభ

పాట్నా, మే 14:

సూతంగా అఖిల భారత రాజకీయ పార్టీ నొకదానిని స్థాపించడానికి గల అవకాశాలను పరిశీలించడానికై కాంగ్రెసేతర పార్టీల మహాసభ నేడిచ్చట ప్రారంభమైనది.

ఈ మహాసభలో తొమ్మిది ప్రాంతీయ పార్టీల ప్రతినిధులు, ఏ పార్టీకి చెందని కొందరు వృద్ధ నాయకులు పాల్గొన్నారు.

ఒరిస్సా, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, హర్యానా, త్రిపుర, పంజాబ్, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ప్రతినిధులు 50మంది ఈసభలో పాల్గొన్నారు.

ప్రజలను ఉత్తేజపరిచే సూతన రాజకీయ పక్షపు అవసరం ఎంతేనా ఉన్నదని తమ స్వాగత ఉపన్యాసంలో శ్రీ మహామాయాప్రసాద్ సిన్హా పేర్కొన్నారు.

ప్రజాసమస్యలను తీర్చడంలో కాంగ్రెసు పూర్తిగా విఫలమైందని, కాంగ్రెసు ఎడల ప్రజలకు విముఖభావం పెరిగిందని అంటుపేతనే కొత్త పార్టీ అవసరము ఎక్కువైందని శ్రీ సిన్హా అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి

ఆలూరు ప్రజల అల్టిమేటమ్

కర్నూలు, మే 14: తమ గ్రామంలో పంచనీటి కొరత నివారణకు 15 రోజుల

కావలెను

శ్రీ దుర్గా సర్వరీ స్కూలు (రిజిస్టర్డు) ఏలూరు రోడ్డు: విజయవాడ—2 ఆంగ్లోయిండియన్ లే టీచర్లు, సెకండరీ గ్రేడు ఉపాధ్యాయినులు, రిటైర్డు ఉపాధ్యాయులువెంటనే కావలెను. 20—5—67 తేది వరకు దరఖాస్తులు స్వీకరించబడును.
జాయింట్ సెక్రటరీ & కరస్పాండెంటు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రకటన
రాష్ట్రఅభిలేఖనాలయం, డాక్టర్ నాకా హైదరాబాదు-7.
ఆంధ్రప్రదేశ్, దక్కనుల ఆధునిక చరిత్ర అధ్యయనం చేయగోరే వారి రీసెర్చి ఫెలోషిప్పులు

ఆంధ్రప్రదేశ్, దక్కనుల ఆధునిక చరిత్రలో వివిధ అంశాల అధ్యయనాన్ని ప్రోత్సహించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1966—67 లో హైదరాబాదులోని రాష్ట్ర అభిలేఖనాలయంలో రీసెర్చి ఫెలోషిప్పుల పథకాన్ని ఏర్పాటు చేసింది. ఈ పథకం క్రింద, గత ఏడాదిలో 7 పూర్తి కాలపు రీసెర్చి ఫెలోషిప్పులు, 6 పంతు కాలపు రీసెర్చి ఫెలోషిప్పులు ఇవ్వబడినాయి.

1967—68 సంవత్సరంలో ఒక్కొక్క ఫెలోషిప్పుకు నెలకు రూ. 250 చొప్పున నిర్ణయించబడిన ఇది నెలకు రూ. 300 చొప్పున నిర్ణయించబడవచ్చు. 5 పూర్తి కాలపు రీసెర్చి ఫెలోషిప్పులును, ఒక్కొక్క ఫెలోషిప్పుకు ఏకమొత్తంగా రూ. 1,000 ఇచ్చే ప్రతిపదికపై ఇది నెలకు రూ. 125 చొప్పున నిర్ణయించబడవచ్చు. 5 పంతు కాలపు రీసెర్చి ఫెలోషిప్పులను ఇచ్చే పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

భారత దేశంలోని ఏదో ఒక విశ్వ విద్యాలయంలో గాని ఏడైనా విదేశ విశ్వ విద్యాలయంలోగాని 1 చరిత్ర లేదా 2 ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం, సామాజిక శాస్త్రం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషను వంటి పాంపిక శాస్త్రాలలో లేదా 3 భాషలో ఆంధ్రప్రదేశ్ దక్కనుల ఆధునిక చరిత్రకు సంబంధించిన విషయంపై డాక్టరేటు కోసం పేరు రిజిస్టరు చేసుకొన్నవారు ఎవరి క్షేమము పూర్తికాలపు రీసెర్చి ఫెలోషిప్పులు ఇవ్వబడతాయి.

1967—68 విద్యా సంవత్సరంలో డాక్టరేటు కోసం పేర్లు రిజిస్టరు చేసుకోదలచిన వారు కూడా దీనికి దరఖాస్తులు పెట్టుకొనవచ్చును. ఇతర విధంగా అర్హులైన ప్రభుత్వోద్యోగులు దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

ఉద్యోగం చేస్తూ పిహెచ్. డి. కోసం ఇదివరకే పేరు రిజిస్టరు చేయించుకొని తమ పరిశోధన విషయంపై సామాగ్రి సేకరించిన వారికి వంతుకాలపు రీసెర్చి ఫెలోషిప్పులు ఇవ్వబడతాయి.

దరఖాస్తులు స్వీకరించడానికి ఆఖరు తేది 1—6—1967. దరఖాస్తులు పంపిన అభ్యర్థులను 1967 జూలై ఆరంభంలో ఇంటర్వ్యూ చేయడం జరుగుతుంది. ఇంటర్వ్యూలు ముగిసిన మీదట ఫలితాలు ప్రకటించబడతాయి. ఎన్నిక చేయబడినవారు ఫలితాలు ప్రకటించబడిన పిమ్మట 15 రోజుల లోపల తమ పని ప్రారంభించవలసి వుంటుంది.

ఎన్నిక చేయబడిన వారు ఇంటర్వ్యూ సమయానికి తమ పేర్లు రిజిస్టరు చేసివుండినట్లయితే 15—8—1967 నాటికి పైన సూచించిన అధ్యయనాంశాలు ఒక దానిలో ఆంధ్రప్రదేశ్ లేక దక్కనుల ఆధునిక చరిత్రకు సంబంధించిన విషయంపై భారత దేశంలోని ఏదైన విశ్వవిద్యాలయంలోగాని ఏదైన విదేశ విశ్వ విద్యాలయంలోగాని తమ పేర్లు రిజిస్టరు చేయించుకోవాలి.

ఫెలోషిప్పులు మొదట 1967 జూలై మండి ఆరంభించి తొమ్మిది నెలలపాటు ఇవ్వబడతాయి. అభ్యర్థుల పని సంతృప్తికరంగావున్నట్లయితే అవి మొత్తంమీద రెండేళ్ల గరిష్ఠ కాలపరిమితికి లోబడి పొడిగించబడతాయి.

ఎన్నిక చేయబడినవారు తమ పనికి అభిలేఖనాలు ముఖ్యంగా తెలుగు, మరాఠి, ఉర్దూ, పార్సీ మున్నగు ప్రాచ్య భాషలలోని అభిలేఖ సామాగ్రిని ఆధారాలుగా తీసుకోవాలి. అభ్యర్థులు ఈ క్రింద తెల్పిన భాండారం లేదా భాండారాలలో పని చేయాల్సివుంటుంది.

1. హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభిలేఖాలయం,
అందులో 17 వ శతాబ్ది మధ్య భాగం నాటినుండి ఆమూల్యమైన రికార్డులు దక్కనులోని మొగలు రికార్డులు, అసఫ్ జాహీవంశం రికార్డులు, హైదరాబాదు ప్రభుత్వ ఆధునిక నవీనాంతర రికార్డులు సేకరించి ఉంచబడినాయి.
2. మద్రాసు రికార్డు కార్యాలయం
దీనికంటే మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన అనేక అమూల్యమైన రికార్డు సామగ్రి అందుబాటులోవున్నది.
3. మద్రాసులోని ప్రాచ్య లిఖిత పుస్తక భాండారం.
4. తంజావూరులోని సరస్వతీ మహాల్ గ్రంథాలయము.
5. భాగ్యనగరంలోగల ఏదైన ఇతర రికార్డు కార్యాలయం.
ఈ భాండాగారాలలోని రికార్డులను చూడడానికి అనుమతి పొందడంలో రాష్ట్ర అభిలేఖాలయం ఎన్నిక చేయబడిన అభ్యర్థులకు తోడ్పడుతుంది.

దరఖాస్తు పత్రాలు, రీసెర్చి ఫెలోషిప్పు పథకానికి సంబంధించిన ఇతర సమాచారం, డైరెక్టరు, రాష్ట్ర అభిలేఖాలయం, డాక్టర్ నాకా, హైదరాబాద్-7, ఆంధ్రప్రదేశ్, ఇండియా అనే చిరునామాకు వ్రాయండి.
వి. కె. దుర్గా దత్

గడియారములు

మేము కొత్తగా కనిపెట్టబడిన స్కీము ద్వారా రు.147/— విలువగల మారంవాచ్ పావులర్ వాచీని రు.20/—లకే పొందండి. నేడే మీ ఆర్డరు పంపండి Romer Agencies (APT—15 Box 1441 Delhi—6.

బస్సు అమ్మటమునకు

176" వీల్ బేస్, 7½" వెడల్పు 44+2 సీటింగ్ యేర్పాట్లు గల 1964 మోడల్ "లేలాండ్ బస్" అమ్మబడును. ఇతర వివరములకు స్వయముగా శ్రీ ఎస్. గురుస్వామి, 34, హాస్పిటల్ రోడ్, పన్రూటి (మద్రాస్ స్టేట్) వారితో సంప్రదించండి.

వ్యాపారము

నెలకురు.30/— వంతువెల్లించి రు.320 వెలగల "నేషనల్" పోర్టబుల్ 3 బ్యాండ్స్ ఆల్‌వర్ల్డ్ ట్రాన్సిస్టర్ పొందండి. దీనికిపగుల పట్టి ప్లాస్టిక్‌పెట్టెకూడా దాదుంటుంది. నేడే మీ ఆర్డరు పంపండి. Jagson Agencies, A P-88 P. B. 1212, Delhi-6.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5—50 (1) కొక్కోక శాస్త్రం (2) సుహాగాత్ (3) చుంబన పద తులు (4) 84 ఆసనములు (5) రహస్య ఫోటోఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/—. పోస్టేజి, ప్యాకింగ్ ఆదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS, (APD-7) Beat No 13 Aligarh.

తెల్లవెంట్రుకలుండవు

పాగడడం మాకు ఇష్టంలేదు. కాని "మా కేప్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్లవెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవెంట్రుకలు నల్లనిగామారి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరచును. లాభం పొందినవారు 1000పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—.
Nath Ayurveda Bhawan (65) P. O. Katri Sarai (Gava)

రు. 2,21 500 లిట్‌క్విజులు

1 నుండి 15 వరకు పంపబడిన మొత్తం



ఆఖరు ముగింపు తేది : 18—5—67
కొత్తగా విడుదలైన లిట్‌క్విజు పీక్లికి, వ్రాసినవారికిఉచితంగాపంపెదము. Litquiz Private Ltd., Alankar; Balaram St.; Bombay-7. (మీపేరు, అడ్రసు ఇంగ్లీషులో పెద్ద అక్షరాలలో వ్రాయండి)

పెనుశిల శ్రీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవములు

నెల్లూరు జిల్లా దర్శూరు తాలూకా గోనుపల్లి సమీపములోయున్న పెంచల కోనలో వేంచేయుండు శ్రీపెనుశిల నృసింహస్వామివారి బ్రహ్మోత్సవములు 20—5—67 నుండి 24—5—67వరకు అతి వైభవముగా విద్యుద్దీపాలంకరణములతో జరిపింపబడును. 22—5—67 రాత్రి బహువిధాలంకరణతో శ్రీ స్వామివారి గరుడోత్సవం జరుగును. వారి కథ పురాణాది కాలక్షేపములు జరుపబడును. కాన భక్తులెల్లరు శ్రీ స్వామివారి కళ్యాణాది వుత్సవములనుచూచిఆనందించుకోరుచున్నాము.
గోనుపల్లి 9 5 67 } ఏ రాజగోపాలరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తిరుమల తిరుపతి దేవస్థానములు
ఎస్. వి. శిల్పకళాశిక్షణ కేంద్రం, తిరుపతి

తిరుపతి ఎస్. వి. శిల్పకళా శిక్షణ కేంద్రములో జరుపబడు 4 ఏండ్ల శిక్షణ కోర్సులో ప్రవేశము గోరువారు సూపరింటెండెంటు, ఎస్. వి. స్కూల్‌ఫర్ (టెయినింగ్ సెంటర్, తిరుపతిపరికి 12—6—67 తేదీనగాని లేక అంతకు ముందుగానగాని చేరునట్లు దరఖాస్తులు పంపగోరదమైనది. దరఖాస్తు ఫారములు మరియు ప్రిస్పెక్టస్‌ను సూపరింటెండెంటు, ఎస్. వి. స్కూల్‌ఫర్ (టెయినింగ్ సెంటర్ తిరుపతి, టి.టి.డి, తిరుపతి వారినుండి, స్వంత అడ్రసు, తగినంత స్టాంపు వేసిన కవరు పంపి పొందవచ్చును.

ఈ కోర్సు కాలపరిమితి 4 ఏండ్లు. బోధన రెండు భాషలలో అనగా (1) తెలుగు (2) ఆంగ్లములో వుండగలదు. అభ్యర్థులకు మొదటి ఏడాదిలో నెల ఒకటికి రు. 40 వంతునను అటుపైన ప్రతి యేడాదికి రు. 5 వంతున అదనంగాను స్టయిపెండు యివ్వబడును. ఉచిత నివాస వసతులు కూడా కల్పింపబడును.

అర్హతలు మరియు వయస్సు: అభ్యర్థులు కనీసము IV ఫారమువందు తెలుగు లేక ఆంగ్లము మరియు డ్రాయింగునందు ఒక్కొక్కదానిలో 40% కు తక్కువగాని మార్కులతో పరీక్ష అయివుండవలెను. సంస్కృతము చదివిన వారికి ప్రాధాన్యత చూపబడును.

ప్రవేశము పొందుటకు అభ్యర్థులు 1—7—67 తేదీనాటికి 15 యేండ్లకంటే తక్కువ లేక 20 యేండ్లకంటే ఎక్కువ వుండరాదు. శిల్పం కులములకు చెందియుండాలి, విద్యార్థులు చేయులో ప్రత్యేకాసక్తిగలవారికి ప్రయోజనమితి రెండు యేండ్లు పెంచబడును.

తిరుపతి, తేదీ—5—67 } టి. దేవరాజులు, ప్రిన్సిపాల్ ఇన్‌చార్జ్ ఆఫీసర్

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7 : మ॥ 1-50 సా॥7 : ఆంగ్లంలో వార్తలు : ఉ॥9. మ॥ 1-30: సా॥ 6 : రా॥ 8]

మంగళవారం, మే 16

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్యగోష్ఠి 7.15 విజయవాడవరి 7.45 సుగంధసంగీత.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రగీతి.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 విజయవాడవరి 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 విరామసంగీతం 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 తెలుగుబాట 7.30 రేడియో వార్తావాహిని 7.55 విరామసంగీతం 8.00 మీరు కోరిన పాటలు 9.15 ఢిల్లీ నుండి రిలే 9.30 విజయవాడవరి 10.40 జనగణమన.

హైదరాబాద్-బి

కడప (333.3 మీ)
విశాఖపట్నం (322.6 మీ)

సా. 5.30 నుండి రా. 10.40 వరకు

(283 మీ)

మ. 2.00 పద్మా గోఖలే 2.20 కన్నడ పాటలు 2.30 స్త్రీల కార్యక్రమము.

రా. 8.00 మరాటి శ్రోతలకు 8.30 ఖయాల్ 10.00 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 బజారుధరలు 6.55 విరామసంగీతం 7.15 వేణువు 7.45 సంగీతకీర్తన 8.30 ఎస్. వి. జగన్నాథాచార్యులు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలితసంగీతం 5.55 పురాణకాలక్షేపం 6.05 ప్రాంతీయవార్తలు 6.15 వాద్యబృందం 6.25 ముఖ్యప్రకటనలు 6.30 పంటసీమలు 7.15 తెలుగుబాట 7.30 రేడియో వార్తావాహిని 7.45 చిత్రతరంగిణి 8.00 ఉభయ కుశలోపరి 8.40 ప్రాదేశికసుగంధసంగీత 9.15 ఢిల్లీనుండి రిలే 10.35 సీతాస్వయంవరం. 10 35 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.40 బజారు ధరలు 6.45 సంగీతామృతం 8.00 సి. ఎస్. సరోజిని 8.30 సంగీత మంజరి 9.15 ఆర్. వి. పరకజ్జి : వీణ 9.45 ఎల్. కృష్ణన్ 10.30 మధురగీతం.

రా. 11.45 ప్రాంతీయ సెయిదిగల్ 12.00 కార్మికుల కార్యక్రమం 12.30 వి. కె. శకుంతల 1—00 సూదరసిద్ధి స్త్రీలకు 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం

సా. 5.30 వీణ 6.00 విరామ సంగీతం 6.05 ప్రాంతీయ సెయిదిగల్ 6.15 చిత్రగానం 6.45 నాటిక 7.10 విరామ సంగీతం 7.30 వ్యవసాయదారులకు 8.00 వి. కె. శకుంతల 8.30 మెల్లిస్సై 8.45 వాద్య సంగీతం 10.30 చిత్రగానం 11.00 సారూపి 11.30 పరంగి 12.00 జనగణమన.

మద్రాసు—బి

(211.3 మీ)

6.00 ఎ పరి 6.45 ఎ పరి 7.15 సంగీతమంజరి 7.30 ఎ పరి మ. 11.55 ఎ పరి

సా.6.05ఎ పరి 6.15 విరామ సంగీతం, 6.20స్థానిక ప్రకటనలు 6.45ఎ పరి 7.30 గీతమాలిక 8.00 ఎ పరి 8.40 విరామ సంగీతం 8.45 ఎ పరి 9.15 ఢిల్లీ నుండి రిలే 10.35 జనగణమన.

సర్వోదయ కార్యకర్త నిరాహారదీక్ష
దేశమంతటా మద్యనిషేధం కోరుతూ

భావనగర్, మే 13: దేశమంతటా పూర్తిగా మద్యనిషేధాన్ని కోరుతూ సర్వోదయ కార్యకర్త శ్రీ ఆత్మారామ్ షుక్ల నిన్నటినుండి నిరాహారదీక్ష ప్రారంభించారు.

భారతీయులందరికి వివాహ చట్టం ఒకే విధంగా వుండాలని, ఆరోగ్యానికి ప్రమాదకరహేతువైన బీడీలు, సిగరెట్లు పై ప్రకటనలను నిరుత్సాహపరచాలని కూడా ఆయన కోరుతున్నారు.

శ్రీ షుక్ల ఒక ప్రకటన చేస్తూ తాను నిరాహారదీక్ష ప్రారంభించడానికి ముందు కాంగ్రెస్ నాయకులు శ్రీ కామరాజ్, శ్రీ మొరార్జీ, శ్రీ దేబర్‌లను టెలిగ్రాములు సంధానని చెప్పారు. తన కోర్కెలు నెరవేర్చుటకు బాధ్యతగల నాయకులనుండి నిర్దిష్ట హామీలు లభించేవరకు తాను నిరాహారదీక్ష కొనసాగిస్తానని ఆయన అన్నారు.

త్రిభాషా సూత్రంపై అభిప్రాయాలు తెల్పమని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, మే 14:

త్రిభాషా సూత్రం పైన, అనుసంధాన భాషగా అయిన హిందీ అధ్యయనం తప్పనిసరి చేయటం పైన అభిప్రాయాలు తెలపవలసిందిగా, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. కేంద్రమంత్రివర్గం ఇటీవల సమావేశమైనప్పుడు త్రిభాషా సూత్రం చర్చకువచ్చింది. ఈ చర్చలో వ్యతిరేక అభిప్రాయాలు అనుకూలాభిప్రాయాలు వ్యక్తమైనాయి. చివరకు ముఖ్యమంత్రుల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత తుది నిర్ణయం చేయాలని నిర్ణయించటం జరిగింది.

'త్రిభాషా సూత్రం' అనేదాన్ని 1956లో కేంద్ర విద్యాసలహా బోర్డు మొదటి సారిగా అనుసరించింది. అయితే రాజ్యాంగ పరిషత్తులోనే ఈ ఉద్దేశ్యం ప్రస్తావించబడింది.

భారత సమాఖ్య అధికార భాషగా హిందీ ఏకగ్రీవంగా నిర్ణయించినప్పుడు ఈ క్లిష్ట పరిస్థితులలో రాజీ కుదర్చటం జరిగింది. 1. రాజ్యాంగం అమలులోనికి వచ్చిన తర్వాత 15 సంవత్సరాలకాలం ఇంగ్లీషునే అధికార భాషగా వుంచాలి. 2. అధికార భాషగా వుండే హిందీ పూర్తిగా సంస్కృతంలో కూడిన హిందీకాక భారతీయ ఆధునిక భాషలను, మాటలను యిముడ్చుకోగల విశ్వజనీన భాషగా వుండాలి. 3. హిందీయేతర ప్రాంతాలలో వుండే పిల్లలు హిందీ నేర్చుకోవలసివస్తుంది గనుక హిందీ ప్రాంతాల పిల్లలు మరొక ఆధునిక భారతీయ భాషను నేర్చుకోవాలి.

సెకండరీ విద్యాదశలో హిందీ, ఇంగ్లీషు భాషలు రెండిటిని విద్యార్థులకు బోధించాలని విశ్వవిద్యాలయాల విద్యాసంఘం (1949—49) సూచించింది. హిందీ ప్రాంతాలలో ఇంగ్లీషుతో పాటు ఒక ఆధునిక భారతీయ భాషను అదనంగా బోధించాలని కూడా యీ సంఘం సూచించింది.

సెకండరీ విద్యాసంఘం (1952) కూడా 'త్రిభాషా సూత్రం' అన్న పదాన్ని ఉపయోగించలేదు. సెకండరీ స్కూలు దశ అంటేనా ఆధునిక భాషగాని, ప్రాంతీయ భాషగాని బోధనా భాషగా వుండాలని, అయితే కేంద్ర విద్యా సలహాసంఘం సూచించిన పద్ధతిలో భాషా విషయక అల్పసంఖ్యాకులకు ప్రత్యేక సదుపాయాలు సమకూర్చాలని ఈ సంఘం సిఫార్సు చేసింది.

మాధ్యమిక స్కూలు దశలో ప్రతి విద్యార్థి అదనంగా కనీసం రెండు భాషలను బోధించాలని ఒక ఏడాది రెండు భాషలను ప్రవేశపెట్టరాదన్న సూత్రానికి రాబడి జాయింట్ బేసిక్ దశ అంతంలో ఇంగ్లీషు, హిందీ ప్రవేశపెట్టాలని కూడా ఈ సంఘం సిఫార్సు చేసింది.

హైస్కూలుదశలోను, హయ్యర్ సెకండరీ దశలోను కనీసం రెండు భాషలన్న నేర్చాలని ఇందులో ఒకటి మాతృభాషగాని ప్రాంతీయ భాషగాని అయివుండాలని ఈ సంఘం చెప్పింది.

1956లో త్రిభాషా సూత్రాన్ని ప్రతిపాదించిన కేంద్ర విద్యాసలహాసంఘం యీ సూత్రాన్ని ఈ దిగువ చెప్పిన విధంగా అర్థం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫార్సు చేసింది.

1. (అ) మాతృభాష ప్రాంతీయ భాషగాని లేక ఈ రెండింటి మిశ్రమం కోవ్యాగాని లేక మాతృభాష ఒక ప్రాంతీయ భాష మిశ్రమంగాని, లేక ప్రాంతీయ భాష ప్రాంత భాష మిశ్రమంగాని, (బి) హిందీ లేక ఇంగ్లీషు (సి) పై చెప్పిన రెండిటిలోను గాని కొనబడని ఒక ఆధునిక భారతీయ లేదా బయటి భాష.

2. (అ) పై విధంగానే (బి) ఇంగ్లీషుగాని, లేక ఒక ఆధునిక బయటి భాషగాని (సి) హిందీ

తేడా తర ప్రాంతాలకు లేక మరొక ఆధునిక భారతీయ భాష (హిందీ ప్రాంతాలకు)

ఈ రెండు పద్ధతులు ప్రకారం స్కూలు దశపూర్తి అయినవారకు హిందీయేతర ప్రాంతాలలో హిందీ, ఇంగ్లీషు భాషల అధ్యయనం హిందీ ప్రాంతాలలో ఇంగ్లీషు, ఆధునిక భారతీయ భాషల అధ్యయనం తప్పనిసరిగా వుండవలసివుంది.

ఆచరణలో చూస్తే రాష్ట్రప్రభుత్వాలు ఈ సూత్రాలలోని రెండవదానికే అనుసరిస్తున్నాయి. మిశ్రమ భాషాకోర్సు బిడ్డలపై భాషా భారం పెంచుతాయిగనుక, అంతే కాక రెండింటి అధ్యయనానికి తగినంత కాలం వుండదు గనుక ఈ ప్రతిపాదనకు అనుకూలత వ్యక్తం కాలేదు. (యు. ఎన్. ఐ.)

—:o:—

రిటెంచిమెంటువల్ల రాజకీయ అస్థిరత
శ్రీ ఎ. శ్రీరాములు వివరణ

తెనాలి, మే 14:: ఎన్. జి. వోలను, ఉపాధ్యాయులను తగ్గించడం రాష్ట్రంలో రాజకీయ అస్థిరతకు దారితీయ వచ్చునని అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు ఇటీవల ఇక్కడ చెప్పారు.

ఎన్. జి. వోలను, ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్నవూరులో ప్రసంగించారు. ఉద్యోగులపట్ల ప్రభుత్వ వైఖరిని ఆయన విమర్శించారు. దుబారాను తగ్గించుకోవడం ద్వారా ప్రభుత్వం పొదుపుచేయ వచ్చునన్నారు. ఉద్యోగులను తగ్గించడం సరియైన విధానం కాదన్నారు. పరిపాలనాయంత్రాంగం ప్రమాణాలకు ఈ విధానం దెబ్బ కొడ్తుం దన్నారు.

—:o:—

కేరళలో ప్రజా ఉద్యమం
ఆహార పదార్థాల కొరత : ముఖ్యమంత్రి సమర్థన

అల్లెప్పీ, మే 14: ఆహారసమస్యపై జరుపదలచిన ఆందోళనను ముఖ్య మంత్రి శ్రీ నంబూద్రిపాద్ సమర్థించారు. తమ అవసరాల పరిష్కారం కోసం ప్రజాస్వామిక కోసం సాగించే ఉద్యమంలో తమ పార్టీకి సంబంధం ఉండన్నారు. ఆహార సంబంధమైన ముఖ్య ఉద్యమంలో తాను సంబంధం లేకుండా దూరంగా ఉండజాలమన్నారు. తాను పాల్గొన్నప్పుడు ప్రజానికంతో ఉంటూవున్నారు. అవసరమైతే సుముఖ మంత్రి పదవిని విడిచిపెడ్తానన్నారు. ఆహార విషయం కేంద్రం రాష్ట్రాలకి ఇచ్చిన హామీని భర్తీచేయు లేదన్నారు.

రాష్ట్రంలోని పెరుక పరిస్థితి ప్రాంతాల అభివృద్ధి విషయంలో ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహిస్తుందన్నారు.

—:o:—

మనీలా, సింగపూర్‌లలో నాలుగు రోజులపాటు అధికార హోదాలో పర్యటించి శ్రీ చాగ్లా ఈ ఉదయం బొంబాయికి తిరిగి వచ్చారు.

విశాఖ బీచ్ సముద్రం కోత నివారణ చర్యలు
నీటి అడుగున పైప్‌లైన్ వేసేందుకు రు 25 లక్షలు ఖర్చయ్యే పథకం మంజూరు

(స్వకీయ విలేఖరి) విశాఖపట్టణం, మే 14:

విశాఖపట్టణం బీచ్ దక్షిణపు ప్రాంతంలో సముద్రం కోతను అరికట్టేందుకు దాదాపు 25 లక్షల ఖర్చుతో నీటి అడుగున పైప్‌లైన్ వేయడానికి సంకల్పించిన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

కేంద్ర రవాణా, నౌకా విషయాల మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ఇటవల ఇక్కడకు వచ్చినప్పుడు ఈ పథకాన్ని గూర్చి చర్చించేందుకు ఈ నెలలో ఇందుకు సంబంధించిన అధికారులను, కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావును సమావేశ పరచగలమని వాగ్దానం చేసిన విషయం తెలిసిందే.

ఈ పథకాన్ని అమలు చెయ్యాలని మొన్న 9 వ తేదీన ఢిల్లీలో నిర్ణయం తీసుకొనటం జరిగింది.

అవిభక్త మద్రాసు రాష్ట్రంలో విద్యా మంత్రిగా పని చేసిన డాక్టర్ ఎం. వి. కృష్ణారావు ప్రదర్శించిన ఆసక్తే ఇందుకు కారణమైంది. సముద్రం కోత సమస్యలపై డాక్టర్ కె. ఎల్. రావుకు ఆయన ఆసక్తి కలిగించారు. కోతకు గురి అవుతున్న ప్రాంతాలకు కేంద్ర మంత్రిని తీసుకు వెళ్లి చూపించారు. కేంద్ర మంత్రి రావు ఇంజనీర్లతో చర్చించి, ఈ పైప్‌లైన్ పథకాన్ని రూపొందించారు.

ఇదివరలో డాల్ఫిన్స్‌నోస్ వద్ద బ్రేక్‌వాటర్ బరాజును నిర్మరచేందుకు, రేవులోకి దారితీసే కాలువ ముఖ ద్వారం దగ్గర రెండు సరుకు రవాణా నౌకలను ముంచి నేయడం జరిగింది. దరిమిలా బీచ్ దక్షిణపు ప్రాంతంలో సముద్రం కోత ప్రారంభమైంది. క్రమేపీ ఆ కోత ఆందోళనకరమైన స్థాయికి వృద్ధి చెందింది. అయితే డ్రెడ్జింగ్‌వల్ల వచ్చిన ఇసుకను, బీచ్‌కి పంప్‌చేసి, సముద్రంకోతను నిరోధించడానికి చాలా కాలంగా ప్రయత్నిస్తూ వచ్చారు.

దరిమిలా విశాఖ పట్టణం రేవులో ఎగుమతి దిగుమతులు బాగా వృద్ధి చెందటం వల్ల, ఇసుకను పంప్ చేయడానికి ఉపయోగిస్తున్న పైప్‌లైన్‌ను పని చేయించే వీలులేక పోయింది. సరుకు ఎగుమతి, దిగుమతులకు అది అంతరాయంగా తయారు అయింది. అందువల్ల ఆ పైప్‌లైన్‌ను పని చేయించటం మాని, డ్రెడ్జింగ్‌వల్ల వచ్చిన ఇసుకను పడవలలో తీసుకు వెళ్ళి, కొన్ని మైళ్లు అవతల సముద్రంలో గుమ్మరించి వచ్చేవారు. సముద్రం కోత మూలంగా ఇటీవల సంవత్సరాలలో కొన్ని భవనాలకు ముప్పు ఏర్పడింది.

సముద్రపు కోతకు గురియైన ప్రాంతాలను డాక్టర్ కె. ఎల్. రావు 1965 సంవత్సరారంభంలో తనికీ చేశారు. ఈ సమస్యను పరిశీలించి తగు నివారక చర్యలు సూచించవలసిందని, ఆయన ఒక అమెరికన్ నిపుణుణ్ని పంపారు. నీటి అడుగునుంచి పైప్‌లైన్‌వేసి, దాని ద్వారా బీచ్‌లోకి ఇసుక పంప్ చెయ్యాలని సూచించడం జరిగింది. తక్షణ చర్యగా బీచ్‌లో పెద్ద పెద్ద కొండరాళ్లు పడేస్తున్నారు.

పైప్‌లైన్ నిర్మించే కార్యక్రమాన్ని రెన్‌డల్ హార్బర్స్ అండ్ డ్రెడ్జింగ్ అనే ఒక విదేశీ సంస్థకు అప్పగించాలని తలపెట్టారు. ఇందుకు అవసరమయ్యే సాంకేతిక నిపుణులు ఆ సంస్థకు ఉన్నారు. పారాదీప్ రేవులో వారు ఇలాంటి పథకాన్నే అమలు జరుపుతున్నారు. డిజైనింగ్, మొదలైన పనులను కూడా రెండిల్ అండ్ హార్బర్స్‌కే అప్పగించారు. పథకాలు డిజైన్లు తయారు చేయటానికి మూడు మాసాలు పడుతుంది. డిజైన్లు తయారు కాగానే పథకం అమలు ప్రారంభమవుతుంది.

ఈ పథకానికి అవసరమైన డబ్బు నీటి పారుదల శాఖ వరద నివారక నిధులనుంచి సమకూర్చగలదని తెలియ వచ్చింది.

మద్రాసు నగరంలో రూపాయికి పడిబియ్యం
నేడే పథకం అమలు : క్రమేపి రాష్ట్రం అంతటా వర్తింపజేస్తామని మంత్రి వెలడి

కోయంబత్తూరు, మే 14:

చట్టబద్ధమైన రేషనింగ్ అమలులో ఉన్న మద్రాసు నగరంలోనూ, కోయంబత్తూరులోనూ రేపటినుంచి ఐదో రూపాయి చొప్పున బియ్యం సరఫరా చేసేందుకు అవసరమైన "పక్కా" ఏర్పాట్లన్నీ ప్రభుత్వం చేసిందని మద్రాసు ఆహారమంత్రి శ్రీ కె. ఎం. మదఅజగన్ నేడు ఇక్కడ చెప్పారు.

ఆదిలో "రెండవ రకం" బియ్యం సరఫరా కాగలదనీ, ఏడు వారాలకు సరిపోయే నిల్వలను ప్రభుత్వం సేకరించిందనీ, కూడా ఆయన పౌర సరఫరాల అధికారులతో ఈ పథకం అమలును గూర్చి చర్చించిన మీదట స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు. సుఫరాలకు అంతరాయం కలుగదని హామీ ఇచ్చారు.

ఒక్క కోయంబత్తూరు పట్టణానికే నెలకు నాలుగువేల టన్నుల బియ్యం కావలసి వస్తుంది. ఒక తాలూకానుంచి మరొక తాలూకాకు బియ్యం రవాణా పైన గల నిషేధాన్ని తొలగించిన తరువాత, కోయంబత్తూరు జిల్లాలో మినహా మిగతా అన్ని తాలూకాలలోనూ బియ్యం ధర తగ్గిందని మంత్రి చెప్పారు.

ప్రస్తుతం కిలో 81 పైసల చొప్పున విక్రయిస్తున్న బియ్యాన్ని రేపటినుంచి 66 పైసలకు సరఫరా చేయడం జరుగుతుందని, అనగా కిలో ఒకటింటికి 15 పైసలు చొప్పున సబ్సిడీ లభించగలదని, దీనివల్ల ఒక్క కోయంబత్తూరు జిల్లాకే సాలునరి రు. 50 లక్షల మేరకు సబ్సిడీ ఇవ్వవలసి వస్తుందని శ్రీ మదిఅజగన్ వివరించారు.

తగిన నిల్వలు చేసుకోగలిగినప్పుడు పచ్చి బియ్యం కూడా ఈ ధరకే అమ్మవచ్చునని ఆహార మంత్రి తెల్పారు. రాష్ట్ర ప్రజల అలవాట్లను పరిశీలిస్తే, పచ్చి బియ్యం కంటే, ఉప్పుడు బియ్యమే ఎక్కువగా తింటారని స్పష్టమవుతుందన్నారు.

రాష్ట్రమంతటా ఈ పథకం దశలవారీగా అమలు కాగలదనీ, రాష్ట్ర జనాభా మూడున్నర కోట్ల మందిలో ప్రస్తుతం కోటి 23 లక్షల మందికి కుటుంబకార్

కాంగ్రెసు ప్రభుత్వాలచే పార్టీ విధానాల అమలు

పరిశీలనకు ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటుకు పార్టీ కార్యవర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 13:

కాంగ్రెసు ప్రభుత్వాలు, పార్టీ విధానాలను, కార్యక్రమాలను అమలుపరుస్తున్న తీరుపై పరిశీలించి, అందనా వేసేందుకు తగిన యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలని కాంగ్రెసు కేంద్ర కార్యవర్గం నేడిక్కడ జరిపిన సమావేశంలో నిర్ణయించింది.

కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో క్రింది విధంగా పేర్కొనబడింది:

"ఆర్థిక, సాంఘిక, తదితర రంగాలలో కాంగ్రెసు విధానాలు రూపొందించే బాధ్యత కాంగ్రెసు పార్టీదే. ఈ విధానాలు ఎన్నికల ప్రణాళికలో స్థూలంగా పేర్కొనబడినవి. అప్పుడప్పుడు ఆమోదించే తీర్మానాలలో వీటిపై సమగ్రంగా వివరించడం జరిగింది. ఈ విధానాలను అమలు పరచడం కాంగ్రెసు ప్రభుత్వాల కర్తవ్యం.

"ప్రణాళికను పరిశీలించి చురుకుగా దానికి కాంగ్రెసు పార్టీ వ్యూహంగా కృషి చేయడం అవసరం. శాసనసభలలో ప్రవేశించిన కాంగ్రెసువాదులు పార్టీ విధానాలను నిష్ఠగా అమలు జరిపేందుకు కృషి చేయాలి.

"భారత జాతీయ కాంగ్రెసు, దేశంలోని ప్రతిపాదనలోనూ మనుగడలోనూ ప్రజాస్వామ్యంలోను జరుగుతున్న విస్తృతమైన సంస్థ ఇది. ప్రభుత్వ ప్రారంభమైనది. ప్రారంభించబడిన ఏళలో కూడా దేశంలోని ప్రతి భాగంలోను శాఖలను ఏర్పాటు చేసుకున్నది. ఈ లక్ష్యం వారికి ఈ సంస్థ ప్రతినిధులు పనిచేస్తున్నారు. కొన్ని దశాబ్దాలపాటు క్రమంగా ఉద్యోగాన్ని చెందిన తర్వాత, పదేళ్ల పాలనను అంతమొందించి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలన్న లక్ష్యాన్ని చేపట్టింది. రాజకీయ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెసు పార్టీ జరిపిన పోరాటంద్వారా, ముఖ్యంగా గాంధీజీ నాయకత్వాన జరిగిన స్వాతంత్ర్య సమరం ద్వారా కాంగ్రెసు సమస్త ప్రజలలో ఒకానొక స్ఫూర్తి ఏర్పడింది. దేశంలోని పేద ప్రజల ఆర్థిక దుస్థితిని నివారించవలసిన బాధ్యత ఎదురైంది. ఈ సమస్య పరిష్కారానికి కూడా కాంగ్రెసు శక్తి వంచన లేకుండా కృషి చేసింది.

"స్వాతంత్ర్యం సాధించబడటంలో, ఆర్థిక సాంఘిక పునర్నిర్మాణ కార్యక్రమాన్ని కాంగ్రెసు చేపట్టింది.

ఈ కార్యక్రమానికి సంబంధించిన అంశాలు భవిష్యత్తులోనూ కూడా పేర్కొనబడినవి. ఆర్థిక, సాంఘిక లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వ బాధ్యత. కాంగ్రెసు పార్టీ తన లక్ష్యంగా నిర్దేశించిన బహుముఖమైన పనులు అమలు ప్రభుత్వ లేదా పరిపాలనా యంత్రాంగం ద్వారానే సాధించగలమన్న విశ్వాసంలో ఎన్నడూ లేదు. ప్రజల దృక్పథంలోను, విలువలలోను మార్పు తీసుకురావడం పట్ల ఆర్థిక, సాంఘిక రంగాలలో ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు జరపడంలో అధికసంఖ్యాకులు సహకరించడంలోను విశ్వాసం కలిగివున్నవి".

కాంగ్రెసు ప్రభుత్వాలు, కాంగ్రెసు పార్టీ విధానాలు, కార్యక్రమాలను అమలు పరిచే తీరును పరిశీలించే కమిటీని కార్యవర్గం ఏర్పాటు చేయవలసివున్నదని, దీనిలో మంత్రిత్వశాఖలకు, పార్టీకి సంబంధించిన అధికారులు పార్లమెంటు సభ్యులుగా ఉంటారని పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ సాదిక్‌అలీ విడుదల చేశారు.

పార్టీ కార్యక్రమాలను అమలు ఎలాచేయడంకు కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి శాశ్వత ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నేటి సమావేశం నిర్ణయించింది.

కార్మిక, రైతు, సహకార, సాంఘికసేవ, సాంస్కృతిక రంగాలకు సంబంధించిన అంశాలలో సంబంధించిన కాంగ్రెసు కార్యకర్తలకు అవగాహన కలగడానికి ఒక శిక్షణ పరిపాటి పద్ధతులుంటాయి.

శాసనసభలకు, పార్లమెంటుకు అభ్యర్థుల ఎంపిక నిర్ణయించడంలో సిద్ధాంత క్రమశిక్షణను ప్రాధాన్యమివ్వాలని కార్యవర్గం అభిప్రాయపడింది.

విధానాల అమలు పరిశీలక యంత్రాంగం ఉన్నత స్థాయి కమిటీ రూపంలో వుంటుంది. ఈ కమిటీలో ప్రధానమంత్రి, కాంగ్రెసు అధ్యక్షుడు, ఉపప్రధాని, దేశీయాంగ మంత్రి ప్రభృతులు సభ్యులుగా వుంటారు.

ఈ కమిటి మొదటి సమావేశం ఎచ్చి వి. బి. సి. సి. సమావేశానికి ముందు జూన్ భాగంలో జరుగు తుందని భావిస్తున్నారు.

ఈ కొత్త కమిటి కేంద్రంలో విధానాల అమలు పట్ల ఎక్కువగా కేంద్రీకరించినప్పటికీ, రాష్ట్రాల స్థాయిలో కూడా ప్రభుత్వ పార్టీ శాఖలకు సంబంధించిన సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని తీర్మానంలో, పేర్కొనబడింది. నేడు జరిగిన రెండు గంటల చర్చలలోను అధికభాగం "కాంగ్రెసు సంస్థ" పై తీర్మానానికి తుది రూపమివ్వడం పైనే కేటాయించబడింది. నేటి సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అధ్యక్షత వహించారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, అధికుల నాయకులు హాజరైనారు.

శ్రీ రాధాకృష్ణన్‌కు వీడ్కోలు

ఢిల్లీ నుంచి ప్రత్యేక రైలులో మద్రాసు పయనం

న్యూఢిల్లీ, మే 13: భారతరాష్ట్రపతిగా పదవీవిరమణ చేసిన అనంతరం నేటి సాయంత్రం ఇక్కడనుంచి ప్రత్యేక రైలులో మద్రాసు బయలుదేరిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ప్రగాఢ ప్రేమాదరాలతో వీడ్కోలు యివ్వబడింది.

ఈ ప్రత్యేక రైలు న్యూఢిల్లీ స్టేషన్ నుంచి సాయంత్రం 6-52 గంటలకు (డాక్టర్ రాధాకృష్ణన్ కోర్కెపై నిర్ణీత సమయానికి ఎనిమిది నిముషాలు ముందుగా) బయలుదేరింది.

డాక్టర్ రాధాకృష్ణన్ తన పెట్టెలో ఎక్కడానికిముందు రాష్ట్రపతి జకీర్‌హుస్సేన్, ప్రధాని ఇందిరాగాంధి, ఉపప్రధాని మొరార్జీ దేశాయ్‌లతో కరచాలనం చేశారు.

అంతకుముందు ఆయన టాపులేని కారులో స్టేషన్‌కు రాగా మార్గంలో బారులు తీర్చి నిలిచిన పురుషులు, స్త్రీలు, పిల్లలు హస్తధ్వనాలు చేశారు. రైల్వేస్టేషన్‌వద్ద ప్రధాని, ఆమె మంత్రివర్గం సహచరులు రాధాకృష్ణన్‌కు స్టేషన్‌వద్ద స్వాగతంచెప్పి లోడ్కొని వెళ్ళారు. జాతీయగీతాలాపన జరిగింది. డాక్టర్ రాధాకృష్ణన్‌కు త్రివిధ బలాలు గౌరవందండం సమర్పించినవి. తర్వాత రాష్ట్రపతి, ప్రధాని వెంటరాగా, తన కోసం పరచిన ఎర్రటితివాసీపైనడయూ రాధాకృష్ణన్ స్టేషన్ లోపలికి వెళ్ళారు. ఆయనను ఇరుప్రక్కలా ప్రముఖులు, త్రివిధ బలాల అధిపతులు, భారత ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్, పార్లమెంటు సభ్యులు కలరు.

పిల్లలు డాక్టర్‌రాధాకృష్ణన్‌కు పుష్పగుచ్ఛాలు సమర్పించారు. కొందరు ఆయనపై గులాబీ రేకులు వెదజల్లారు. మరికొందరు సంపంగి దండలు వేశారు. డాక్టర్‌రాధాకృష్ణన్ పిల్లలను ప్రేమతో ముద్దాడారు. కాంగ్రెస్ అధ్యక్షులిలోను, పార్లమెంటుసభ్యులలోను కొంత సేపు సంభాషించారు. ప్రభుత్వాధికారులతో కరచాలనం చేశారు. ఆయన రైలుపెట్టెలో ఎక్కుతూ "మీకందరికీ శుభాకాంక్షలు" అని పలికారు. పచ్చ జెండాలు లాగినవి. రైలు నెమ్మదిగా కదిలింది. రైలు కనుచూపుమేర దాటిపోయేవరకు రాష్ట్రపతి, ప్రధాని, ఆమె మంత్రివర్గ సహచరులు స్టేషన్‌లోనే వున్నారు.

బెంగుళూరుకు శ్రీగిరి ఆగమనం

ఉపరాష్ట్రపతికి గవర్నర్ ప్రభృతుల స్వాగతం

బెంగుళూరు, మే 13: ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి సాయంత్రం ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో కొత్త గవర్నర్ శ్రీ బి. ఎడ్. సాథర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, అనేక మంది ఆధికారులు, మిత్రులు శ్రీ గిరికి స్వాగతం చెప్పి పుష్పగుచ్ఛాలు సమర్పించారు.

ఉపరాష్ట్రపతి నగరంలో నాలుగు రోజులు ఉంటారని భావిస్తున్నారు. అనేకమైన కార్యక్రమాలు వారు పూర్తిచేస్తారు.

—:o:—

హనోయ్ శివార్లపై విమాన దాడి

7 మిగ్ ఫైటర్ల కూల్చివేత

సైగాన్, మే 13: ఉత్తర వియత్నామ్‌పై అమెరికా విమానాలు నేడు దాడి చేసిన సందర్భంలో ఏడు మిగ్ ఫైటర్ విమానాలను కూల్చివేసినవి, మరి రెండు విమానాలను ధ్వంసం చేసినవని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

—:o:—

దక్షిణరైల్వే మజ్దూర్ యూనియన్

కరువుభత్య దినోత్సవం

విజయవాడ, మే 13: 1967 జనవరి నుండి కరువుభత్యాన్ని పెంచుచేయవందుకు, ఉద్యోగుల పదవీవిరమణ 50 సంవత్సరాలనాగా నిర్ణయించినందుకు నిరసనగా అఖిలభారత రైల్వే పనివారల సమాఖ్య ఆదేశానుసారము ఈ నెల 19వ తేదీన 'దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్' వారు 'కరువుభత్య దినోత్సవం' జరుపుతున్నారు.



జర్మనీలో—3 అంతరిక్ష నౌక చంద్రమండలం ఉపరితలంలో తగ్గుకు సాగిస్తున్న దృశ్యం. ప్రత్యక్షం సులువుగా జరిగిందని 15 సెంటి మీటర్ల తగ్గాదిరోగలతరాళ్ళ వాతావరణ లక్ష్య లేదాయని శాస్త్రజ్ఞులు తెలుపుతున్నారు.

అమెరికా వారి సర్వేయర్—3 అంతరిక్ష నౌక ఏప్రిల్ 9వ తేదీన చంద్రమండలం మీద నెమ్మదిగాదిగి రెండు రోజుల తర్వాత తగ్గుకు ప్రారంభించింది. ఈ తగ్గు యంత్రాలు కాలిఫోర్నియా జట్ ప్రేషణ ప్రయోగశాల నుంచి రేడియో సంకేతాల ద్వారా పనిచేస్తాయి.

జాకిర్ హుసేన్ సాంధ్యంలో భారత్ పురోభివృద్ధి

జాన్సన్ ప్రభృతుల ఆకాంక్ష: నూతన రాష్ట్రపతికివివిధరాజ్యాధినేతలఅభినందనలు

న్యూఢిల్లీ, మే 13:

భారత రాష్ట్రపతిగా నేడు ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ జాకిర్ హుసేన్‌కు దేశదేశాల నాయకులు తమ శుభాకాంక్షలు అందజేశారు. అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ప్రభృతులు తమ సందేశాలు పంపుతూ డాక్టర్ జాకిర్ హుసేన్ నాయకత్వం కింద భారత్ ప్రగతి పథంలో పురోగమించగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

అమెరికా, పాకిస్తాన్, ఫ్రాన్స్, సమైక్య అరబ్‌రిపబ్లిక్, పర్షియా, సోవియట్‌రిపబ్లిక్ పరిషద్, ఇథియోపియా, చెకోస్లావేకియా, జపాన్, మలేషియాల అధినేతలు, అన్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్, ఖాన్ అబ్దుల్‌గఫార్‌ఖాన్, అరబ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్‌ఖవాలీ ప్రభృతులు తమ శుభాకాంక్షలందజేశారు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు: భారత రాష్ట్రపతిగా ఎన్నికైన మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలందచేస్తున్నాను. చిత్తశుద్ధిలో, లక్ష్యసాధనలో భారతకు మీ సేవలు కొనసాగించగలరని ఆశిస్తున్నాను. మన ఉభయ దేశాల ప్రజలమధ్య నెలకొన్న అభిమానం, పరస్పరమైన సహకారం అభివృద్ధి చెందగలదన్న సంతృప్తితో మనం ఉభయులం పాలు పంచుకోగలమని నేను ఆశిస్తున్నాను".

ఇరాన్ అధ్యక్షుడు శ్రీ ఇఖాన్‌డివేలారా తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు: "భారత రాష్ట్రపతిగా మీరు ప్రమాణ స్వీకారంచేసిన ఈ సందర్భంలో మీకు ఇరాన్ ప్రజల తరపున, నా తరపున ప్రగాఢ శుభాభినందనలు. భారతప్రజల సంక్షేమం, మన ఉభయ దేశాలమధ్య నెలకొన్న సన్నిహిత మైత్రి సంబంధాల ప్రగతిని చిత్తశుద్ధితో ఆశిస్తున్నాను".

ఇథియోపియా చక్రవర్తి హైలీసెలాసీ తమ సందేశంలో ఇలా చెప్పారు:

"భారతరాష్ట్రపతిగా ఎన్నికైన మీకు నా హృదయపూర్వక అభినందనలు. భారత ప్రజల సంక్షేమం ప్రగతికి మీరుపవిత్రతతో చేసే కృషి విజయవంతం కావాలని చిత్తశుద్ధితో ఆశిస్తున్నాను.

అరబ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్ ఖవాలీహాస్సౌ ఇలా పేర్కొన్నారు: భారత రాష్ట్రపతిగా పదవీస్వీకారంచేసిన మీకు అరబ్‌లీగ్ తరపున నా హృదయపూర్వక అభినందనలు. మీ రాజనీతిజ్ఞత, మేధాసంపత్తి పెక్కుమంది అరబ్ మిత్రుల ప్రశంసలను చూరగొన్నవి. మీ సారథ్యంక్రింద భారత్—అరబ్ మైత్రి పరిఢవిల్లగలదని ఆశిస్తున్నాను"

సుప్రీం సోవియట్ సభ్యుడు ప్రొఫెసర్ గసుర్‌వేవ్ ఇలా పేర్కొన్నారు: "మీ ఎన్నిక ఆధునిక సమాజంలో నిజానికి శాస్త్రం ప్రాధాన్యతకు సరళక బుబుపు. ఇదివరా నిర్మాతలకు మాత్రమే కాక మొత్తం నిజానికశాస్త్ర ప్రపంచానికే ఉత్తేజాన్ని కలిగిస్తుంది. భారత ప్రజల సంక్షేమానికి మీరు చేసే కృషి విజయవంతం కావాలని ఆశిస్తున్నాను"

"సరిహద్దుగాంధి" ఖాన్‌అబ్దుల్ గఫార్ ఖాన్ తమ సందేశంలో జాకిర్‌హుసేన్ తాము చేపట్టినమహోన్నతమైన బాధ్యతలో విజయం పొందాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

బర్మారాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు: "ఇటీవల నిమ్నుమను నేను భారత్‌లో కలుసుకున్న సమయంనుమహోన్నత విజ్ఞానం, సహృదయత, మైత్రీభావం నన్ను ఆకట్టుకున్నవి. భారత రాష్ట్రపతిగా ఎన్నికైన మీకు ఇదివరకే తెలిపిన సంతోషంతో నా శుభాకాంక్షలందజేస్తున్నాను".

పాకిస్తాన్ అధ్యక్షుడు ఫీల్డ్‌మార్షల్ అయూబ్‌ఖాన్ తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు: "భారతరాష్ట్రపతిగా ఎన్నికైన మీకు నా శుభాకాంక్షలు"

ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్, హంగరీ రిపబ్లిక్, బల్గేరియారిపబ్లిక్, సిరియన్ రిపబ్లిక్ విదేశమంత్రి రిపబ్లిక్ అధినేతలు కూడా తమ శుభాకాంక్షలు పంపారు.

అమెరికా, పాకిస్తాన్, ఫ్రాన్స్, సమైక్య అరబ్‌రిపబ్లిక్, పర్షియా, సోవియట్‌రిపబ్లిక్ పరిషద్, ఇథియోపియా, చెకోస్లావేకియా, జపాన్, మలేషియాల అధినేతలు, అన్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్, ఖాన్ అబ్దుల్‌గఫార్‌ఖాన్, అరబ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్‌ఖవాలీ ప్రభృతులు తమ శుభాకాంక్షలందజేశారు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు: భారత రాష్ట్రపతిగా ఎన్నికైన మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలందచేస్తున్నాను. చిత్తశుద్ధిలో, లక్ష్యసాధనలో భారతకు మీ సేవలు కొనసాగించగలరని ఆశిస్తున్నాను. మన ఉభయ దేశాల ప్రజలమధ్య నెలకొన్న అభిమానం, పరస్పరమైన సహకారం అభివృద్ధి చెందగలదన్న సంతృప్తితో మనం ఉభయులం పాలు పంచుకోగలమని నేను ఆశిస్తున్నాను"

ఇరాన్ అధ్యక్షుడు శ్రీ ఇఖాన్‌డివేలారా తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు: "భారత రాష్ట్రపతిగా ఎన్నికైన మీకు ఇరాన్ ప్రజల తరపున, నా తరపున ప్రగాఢ శుభాభినందనలు. భారతప్రజల సంక్షేమం, మన ఉభయ దేశాలమధ్య నెలకొన్న సన్నిహిత మైత్రి సంబంధాల ప్రగతిని చిత్తశుద్ధితో ఆశిస్తున్నాను".

ఇథియోపియా చక్రవర్తి హైలీసెలాసీ తమ సందేశంలో ఇలా చెప్పారు:

"భారతరాష్ట్రపతిగా ఎన్నికైన మీకు నా హృదయపూర్వక అభినందనలు. భారత ప్రజల సంక్షేమం ప్రగతికి మీరుపవిత్రతతో చేసే కృషి విజయవంతం కావాలని చిత్తశుద్ధితో ఆశిస్తున్నాను.

అరబ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్ ఖవాలీహాస్సౌ ఇలా పేర్కొన్నారు: భారత రాష్ట్రపతిగా పదవీస్వీకారంచేసిన మీకు

అమెరికా, పాకిస్తాన్, ఫ్రాన్స్, సమైక్య అరబ్‌రిపబ్లిక్, పర్షియా, సోవియట్‌రిపబ్లిక్ పరిషద్, ఇథియోపియా, చెకోస్లావేకియా, జపాన్, మలేషియాల అధినేతలు, అన్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్, ఖాన్ అబ్దుల్‌గఫార్‌ఖాన్, అరబ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్‌ఖవాలీ ప్రభృతులు తమ శుభాకాంక్షలందజేశారు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు: భారత రాష్ట్రపతిగా ఎన్నికైన మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలందచేస్తున్నాను. చిత్తశుద్ధిలో, లక్ష్యసాధనలో భారతకు మీ సేవలు కొనసాగించగలరని ఆశిస్తున్నాను. మన ఉభయ దేశాల ప్రజలమధ్య నెలకొన్న అభిమానం, పరస్పరమైన సహకారం అభివృద్ధి చెందగలదన్న సంతృప్తితో మనం ఉభయులం పాలు పంచుకోగలమని నేను ఆశిస్తున్నాను"

ఇరాన్ అధ్యక్షుడు శ్రీ ఇఖాన్‌డివేలారా తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు: "భారత రాష్ట్రపతిగా పదవీస్వీకారంచేసి

రాష్ట్ర వార్తలు

మైసూరుప్రాంతంలో భూగర్భ పరిశీలన

విమానాల ద్వారా కార్యక్రమం పరిసమాప్తి

హైదరాబాద్, మే 14: మైసూరు తీర ప్రాంతంలోని కుంద్రేముఖ్ కోటబారి మధ్య ప్రాంతంలో విమానాల ద్వారా భూగర్భ పరిశీలన జరిపే కార్యక్రమం జాతీయ భూగర్భ పరిశోధనా సంస్థ ఇటీవల పూర్తి చేసింది. రెండు సంవత్సరాలుగా ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నది.

ఏడాదా దేశాలకంటే తక్కువ వ్యయంతో దేశంలోని విదేశాలలోని విమానాల ద్వారా భూగర్భ పరిశీలనా కార్యక్రమాన్ని కొనసాగించగలుగుతున్నట్లు విశ్వాసాన్ని సంస్థ డైరెక్టర్ డాక్టర్ హనుమంతరాయన్ పత్రికా విలేకరులతో వ్యక్తపరచారు.

ఖనిజాలు పెట్రోలియం పరిశీలన కార్యక్రమాలకు విమానాల ద్వారా జరిపే భూగర్భ పరిశీలనా కార్యక్రమం చాలా చౌక అయిన దిగ్నారు.

విదేశ సంస్థలు ఎక్కువ వ్యయంతో అస్సాం, బెంగాల్, గంగా లోయ, రాజస్థాన్ లో విమానాల ద్వారా భూగర్భ పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ప్రస్తుతం జరిగిన పరిశీలనా కార్యక్రమం 1300 చ. కిలోమీటర్లు మైళ్ళ మేరకు విస్తరించి ఉందన్నారు. చిలప్‌టర్స్ ప్రాంతంలో మరి 900 చ. చదరపు మైళ్ళ మేరలో కూడా పరిశీలన జరుగుతుంది. 50 వేల రూపాయల వ్యయం అవుతుంది. ఆధునిక భారీ తరహా విదేశాలలో కూడా పరిశీలనలు జరిపే కార్యక్రమాన్ని సంస్థ చేపూనబడుచున్నారు.

తగినంతగా నిధులు లేకపోవడమే భారతీయ శాస్త్ర వేత్తలు వైఫల్యం చెందడానికి ఎక్కువగా కారణమవుతున్నారు.

సంస్థ పెంపొందించిన విజ్ఞానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ఉపయోగించుకోగలవన్న ఆశాభావాన్ని సంస్థ వ్యక్తం చేస్తున్నది.

నరసాపురంలో స్త్రీల కళాశాల

ఆర్యవైశ్య సంఘంచే 20 వేలు విరాళం

నరసాపురం, మే 14: స్థానిక స్త్రీ పునర్వివాహ నివారక సంఘం స్థాపిస్తున్న శ్రీ తుంపూడి భగవంతంగుప్త స్త్రీల కళాశాలకు రు 20 వేలు మంజూరు చేస్తూ 5వ తేదీన జరిగిన ఆర్యవైశ్య నిర్వాహక కేంద్ర కార్యనిర్వాహక సభ్యుల ప్రథమ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

సంఘ భవనంలో జరిగిన సమావేశానికి శాసన పరిషత్ సభ్యుడు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి బాలికా విద్యాలయం రచించిన ఉభయ భాషా ప్రవీణ శ్రీమతి పూటుకూరి లక్ష్మీ ప్రార్థనమ్మ శ్రీ జె. సుబ్బారావు గార్లకు ముద్రణ నిధి త్రం చెరొక రు 500లు విరాళంగా యివ్వటానికి తీర్మానించారు.

పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ గాలిగోపురం నిర్మాణానికి కూడా రు 3వేలు విరాళంగా యిచ్చుటకు తీర్మానించారు.

ప్రస్తుత కార్య నిర్వాహక వర్గమే నూతన సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నికయారు. సమావేశ ప్రారంభంలో స్థానిక ఆర్య వైశ్య సంఘం వారు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావుకు స్వాగత పత్రం సమర్పించారు.

స్త్రీ పునర్వివాహ నివారక సంఘ వ్యవస్థాపకులు శ్రీ ఎ.ఎస్.చెట్టి కృతజ్ఞతాభి వందనలు సమర్పించారు.

గుంటూరు రెవిన్యూ ఆఫీసర్స్ క్లబ్

భవనానికి శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 13: రెవిన్యూ ఆఫీసర్స్ క్లబ్ భవనానికి రెవిన్యూ, పౌర సరఫరా శాఖ మంత్రి శ్రీ వి. వి. రాజు మొన్న ఇక్కడ శంకుస్థాపన చేశారు. పరిపాలన సౌకర్యంగా జరిగేందుకు వివిధ శాఖలలో పని చేసే సిబ్బందికి ఇళ్ళు ఏర్పాటుకు సౌకర్యాలు కలుగ జేయాలని శ్రీ రాజు పేర్కొన్నారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు మధ్య నిషేధ శాఖ మంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. పట్టణాల్లో ప్రజలకి పౌకర్యాలు కొరత ఉన్నందున ప్రభుత్వోద్యోగులకు నివసిగా పనికి సౌకర్యాలు కలుగ జేయాలని శ్రీ రావు పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం మంత్రులకు స్వాగతం చెప్పారు. శ్రీ జి. కుమారస్వామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

గుంటూరుజిల్లా గ్రామ పంచాయితీ ఉద్యోగుల మహాసభ

గుంటూరు జిల్లా గ్రామ పంచాయితీ ఉద్యోగుల మహాసభ గుంటూరులో ఎన్. జి. వో. భవనములో 30—4—67న జరిగింది. జిల్లాలోని వివిధ పంచాయితీల నుండి ప్రతినిధులు విచ్చేసిరి. పంచాయితీరాజ్యం పత్రికా సంపాదకులు శ్రీ చిర్రావూరి నాగభూషణాచార్యులు అధ్యక్షత వహించిరి.

ఆహ్వాన సంఘ పక్షాన శ్రీ జె. వి. కృష్ణదాసు స్వాగతం చెప్పిరి.

శ్రీ వి. పాపారావు సభను ప్రారంభించారు. సభలో జిల్లా సంఘము స్థాపించుటకు తీర్మానం జరిగింది.

ఈ సంఘమునకు యీ క్రింది వారితో కార్యవర్గం ఎన్నిక అయింది.

అధ్యక్షులు: శ్రీ జె. వి. కృష్ణదాసు, ఉపాధ్యక్షులు: శ్రీ షేక్ ఫరీద్, కార్యదర్శి: శ్రీ జె. వెంకటేశ్వరులు, సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎం. భాస్కరరావు, కోశాధికారి: శ్రీ జె. నాగేశ్వరరావు మరో 20 మందిని వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోటం జరిగింది.

కార్యదర్శి శ్రీ జె. వెంకటేశ్వరులు వందనములతో సభ ముగిసింది.

ఢిల్లీలో ఆంధ్ర మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవాలు

న్యూఢిల్లీ, మే 14: ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి తిరుమల దేవస్థానం వంటి ధర్మాదాయ సంస్థలు విద్యా సంస్థలకు, ముఖ్యంగా రాష్ట్రం వెలుపలనున్నవాటికి ఉదారంగా సహాయం చేయాలని డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ఇటీవల కరోల్‌బాగ్ (ఢిల్లీ) ఆంధ్ర మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ అన్నారు. "పది సంవత్సరాలలో ఈ పాఠశాల అభివృద్ధి చెందిన మాధ్యమిక పాఠశాల అయిందని తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఈ పాఠశాల భవన నిర్మాణ కృషికి అంతా తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

పాఠశాల అధ్యక్షులు శ్రీ ఎ. ఎల్. ఎస్. మూర్తి సభ్యులకు స్వాగతం చెప్పారు.

ప్రధానోపాధ్యాయుని శ్రీమతి ఎం. లీలా చక్రం వార్షిక నివేదిక సమర్పిస్తూ పాఠశాలలో ఈ నాడు ఆరుగురు ఉపాధ్యాయులు 112 మంది విద్యార్థులున్నట్లు పేర్కొన్నారు.

పాఠశాల కార్యదర్శి శ్రీ గోవాడ సత్యారావు ప్రసంగిస్తూ పది సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ చిన్న పాఠశాల మాధ్యమిక పాఠశాంగ అభివృద్ధి చెందటం ఒక ముఖ్య ఘట్టమని, ప్రభుత్వం యిచ్చిన 3000 చ.గ. స్థలంలో స్వంత భవన నిర్మాణం జరిగినప్పుడు మామిటిసారి తరగతి కూడా ప్రారంభించ బడగలదని అన్నారు. మామిటిసారి తరగతి చేరుటన తెలుగు పిల్లలు మరొక్కడో చేరడం, తర్వాత ఆచే పాఠశాలలో ఉండి పోవడము జరుగుతున్నదని ఈ దుస్థితి తొలిగించడానికి కృషి జరుగుతున్నదని అన్నారు.

భవన నిర్మాణ నిధికి సొమ్ము సేకరించుకోడానికి చారిత్ర నిర్మాత శ్రీ ఎల్. వి. ప్రసాద్ కొన్ని చిత్రాలు ప్రదర్శనకు అంగీకరించారని విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ టి. వి. ఆర్. తాతాచారి బహుమతులు పంచి పెట్టారు.

పాఠశాలలోని మొత్తం విద్యార్థులపాల్గొన్న వినోద కార్యక్రమం రెండు గంటల పాటు ప్రేక్షకులను ఆనందపర్చింది.

కాకినాడ

మే 2వ తేదీ నుంచి 4వ తేదీవరకు ఆంధ్ర ప్రదేశ్ టెలిగ్రాఫ్ సర్కిల్ డైరెక్టరు శ్రీ ఎ. వి. రాయుడు కాకినాడలోను, పరిసర ప్రాంతాలోను గల తంతి తపాలా నిర్మాణాలను సందర్శించారు. ఈ ప్రాంతంలో తంతి సౌకర్యాల అభివృద్ధి అవసరాలకు గురించి తెలుసుకున్నారు.

కాకినాడలోని టెలి కమ్యూనికేషన్లు శిక్షణా కేంద్ర రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవానికి శ్రీ రాయుడు ప్రధాన అతిథిగా విచ్చేశారు. జటపీ విరాళం చేసిన ఆంధ్ర టెలిగ్రాఫ్ సర్కిల్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి.ఎల్. ఎన్. మూర్తి, వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

క్లబ్ అధ్యక్షులు శ్రీ పి. ఆంజనేయులు శ్రీ రాయుడుకు స్వాగత పత్రం సమర్పించారు. కార్యదర్శి శ్రీ ఆర్. నాగరాజన్ వార్షిక నివేదిక సమర్పించారు.

కేంద్రంలో శిక్షణ పొందుతున్నవారు పని పట్టుదలతో బాటు ఇతర కార్య కలాపాలలో కూడా ప్రావీణ్యం సంపాదించాలని శ్రీ రాయుడు ఉద్బోధించారు.

శ్రీమతి ఎ. వి. రాయుడు బహుమతులను పంచిపెట్టారు. శ్రీ వి. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు.

• • •

కాకినాడలోని ప్రముఖ పుస్తక వ్యాపారులు శ్రీ గొర్రెల జానకిరామయ్య మే 6వ తేదీన ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కాలధర్మం చేశారు.

వీరికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పట్టణంలో పలువురు సంతాప ప్రకటించారు.

నరసాయపాలెం ఉన్నత పాఠశాల వారికోత్సవం

బాపట్ల తాలూకా నరసాయపాలెంలోని వనిజి అంకమ్మ ఉన్నత పాఠశాల చతుర్థ వార్షికోత్సవం నిమ్మలోలు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సోగినేని శ్రీనివాసరాయణ అధ్యక్షతన ఈ నెల 6వ తేదీన జరిగింది.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కృష్ణ స్వాగతం పలికారు.



పశ్చాచి నివారణకు టీకాలు వేయడంలో అమెరికా కొత్త పద్ధతి కనిపెట్టింది—ఇది జెట్ తుపాకీలో ఇంజెక్షన్ చేయడం. అమెరికా ప్రజారోగ్య నిపుణుడు డాక్టర్ గార్డన్‌రాడ్ న్యూఢిల్లీలో లాలాంజ పశ్చిమగర్ ప్రాంతంలో ఒక మహిళకు జెట్‌గన్‌తో పశ్చాచి టీకాల మందును ఇంజక్షన్ చేయడం ఈ ఫొటోలో చూడవచ్చు.

జిల్లాస్థాయి కొత్త పరిపాలన వ్యవస్థ

రాష్ట్రప్రభుత్వం ఆమోదించిన రూపంలో ఎం. టి. రాజు కమిటీ సూచనల వివరాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 14: ఆంధ్రప్రదేశ్‌లో సత్వరం గణనీయమైన ఆర్థికాభివృద్ధిని సాధించడానికి అనువుగా, ఎం. టి. రాజు కమిటీ చేసిన సిఫారసులను స్వల్పమైన మార్పులతో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. దాని ప్రకారం ఇకనుంచి జిల్లా స్థాయిలో అభివృద్ధికి సంబంధించిన శాఖలన్నింటికి (వ్యవసాయం, మైనర్ ఇరిగేషన్, సహకారం, పంచాయతీరాజ్, పరిశ్రమల శాఖలు) ఉన్నత అధికారిగా కలెక్టరు వ్యవహరిస్తారు. ఆ విధంగా గరిష్ఠ ఆర్థికాభివృద్ధి సాధించాలనే పూర్తి భారాన్ని వహిస్తాడు.

ప్రతి జిల్లాకు అభివృద్ధి బోర్డు అనేది ఏర్పడుతుంది. జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు మాత్రమే దీనిలో సభ్యులుగా వుంటారు. జిల్లాస్థాయి శాఖలు బడ్జెట్టులో కేటాయించిన మొత్తాలను ఆయా శాఖ కార్యక్రమాలకు హద్దులు చేసే అధికారం ఈ బోర్డుకు వుంటుంది. అయితే ఈ బోర్డు తయారు చేసిన చిత్తు ప్రణాళిక, జిల్లాపరిషత్తు ఆమోదానికి ప్రతి పాదించ బడుతుంది.

ఇక రెవిన్యూ డివిజన్ స్థాయిలో ఆర్. డి. వో. (రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు) వుంటాడు. ఈయన బాధ్యతలను గురించి రాజు కమిటీ చేసిన సిఫారసులను జాగ్రత్తగా పరిశీలించి దానికి ప్రభుత్వం నిర్ణయించింది.

రాజుకమిటీ సిఫారసుల ప్రకారం, ఆర్. డి. ఒ. తన అధికార ప్రాంతంలోని పంచాయతీ సమితులలో జిల్లా ప్రణాళిక పటిష్టంగా అమలు జరుగుతుందో, అజ్మాయిషీ చేయడానికి బాధ్యత వహిస్తారు. ఆయన డివిజన్‌కు చెందిన కార్యక్రమాల పరిశీలనకు, పనిచేయడానికి కూడా ఆయనకు అధికారం వుంటుంది. ఆయన ఆధ్వర్యం కార్యక్రమాలు తనిఖీ చేయాలి. అగరోధాలు గుర్తించాలి. వాటిని తొలగించడానికి తగు చర్యలు తీసుకోవాలి. జిల్లాకలెక్టరుకు తనిఖీ నివేదికలు పంపి, ప్రణాళిక ప్రగతి జిల్లా అభివృద్ధి బోర్డుకు ఎరుక పరచాలి. రెవిన్యూ డివిజన్‌లోని వి. డి. ఒ.ల మీద పంచాయతీ సమితి సిబ్బంది మీద ఆర్. డి. ఒ. లకు పరిపాలనా సంబంధమైన కంట్రోలు వుండాలి. ఇందుకుగాను ప్రస్తుతం అమలులో వున్న రూల్సు ప్రకారం జిల్లా కలెక్టర్లకుగల అధికారాలు ఆర్. డి. ఒ.లకు దత్తం చేయాలి.

రాజుకమిటీ సిఫారసులలో ప్రభుత్వం ఆమోదించిన వాని వివరాలు ఇవి:—

జిల్లా అభివృద్ధి బోర్డు నెలకొక దఫా సమావేశమై జిల్లా ప్రణాళిక అమలు జరుగుతున్నదీనను, అందులోను ఆర్. డి. ఒ.లు సమర్పించిన తనిఖి నివేదికలను పరిశీలించి, కార్యక్రమాల పర్యాలోకన చేయాలి.

జిల్లా ఆర్థికాభివృద్ధికి బాధ్యత ఈ బోర్డుదే. అందుకు తగిన కార్యక్రమాలను ముఖ్యంగా వ్యవసాయం, పారిశ్రామిక ఉత్పత్తిని పెంచే పథకాలను ఇది తయారుచేసి, అమలు జరిపించాలి. ఇందులోనే ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, పశు సంరక్షణ, పశ్చ్య పరిశ్రమ, సహకారం, మార్కెటింగ్ కార్యక్రమాలు కూడా చేరి వుంటాయి. ఇందులో ప్రధాన ఉద్దేశ్యం వివిధ శాఖల జిల్లాస్థాయి బడ్జెటులు, జిల్లా పరిషత్తు, పంచాయితీ సమితుల బడ్జెట్టులు ప్రాతిపదికగా అందుబాటులో వున్న నిధులను వినియోగించుకొని, సమన్వయ పద్ధతిని వ్యవసాయిక, పారిశ్రామికవర్గాల సహకారంతో తయారు చేసి, గరిష్ఠమైన ఉత్పత్తిని సాధించేటట్లు చూడడం. ఇందులో చేస్తున్న కొత్త ఏర్పాట్లను జిల్లా పరిషత్తు, పంచాయితీ సమితుల అధికారాలు ఎంతమాత్రం, ఏవిధంగాను లగ్గవు. వాస్తవానికి, ఆచరణలో జిల్లా ప్రణాళిక అమలుకు జిల్లా పరిషత్తు, పంచాయితీ సమితి సహకారం, సమన్వయం అవసరం.

జిల్లాలో మార్పులు

జిల్లా అభివృద్ధి సభకం పటిష్టంగా అమలు జరగడానికిగాను జిల్లా స్థాయిలో పరిపాలనా సంబంధమైన కింది మార్పులను సిఫారసు చేశారు:—

జిల్లా ఆర్థికాభివృద్ధి కృషిలో పాల్గొనే శాఖలలో కీలకమైనవి వ్యవసాయం, మైనర్ ఇరిగేషన్ సహకారం, పంచాయతీరాజ్య, పరిశ్రమల శాఖలు. వీనిలో ఇరిగేషన్ మినహా జిల్లాలో ఈ శాఖలకు జిల్లా కలెక్టరు ఉన్నతాధికారి హోదాలో వుంటారు. సహకార సంఘాల రిజిస్ట్రారు, వ్యవసాయ శాఖ డైరెక్టరు, పంచాయతీరాజ్య కమీషనర్ పరిశ్రమల డైరెక్టరుకు జిల్లాలో పరిపాలన రీత్యా వుండే అధికారాలన్నీ జిల్లా కలెక్టరు చెలాయిస్తాడు. ఇందుకు అనుగుణంగా ఆ జిల్లా అధికారులకు అధికారాలన్నీ జిల్లా కలెక్టరుకు దత్తం చేస్తారు. ఈ శాఖల జిల్లా అధికార కార్యాలయాలు జిల్లా కలెక్టరేట్ ఆర్గనైజేషన్‌లో విలీనమై పోతాయి.

ఒకటికి మించిన జిల్లా అధికారులు కల జిల్లాలో, ఆ అధికారులలో ఒకరు ఆ జిల్లాలో కలెక్టరుకు ఆ శాఖకు పి. ఎ. హోదాలో వ్యవహరిస్తారు. అయితే వ్యవసాయశాఖ విషయంలో ప్రస్తుతం జిల్లాకు ఒక వ్యవసాయాధికారి ఉన్నప్పుడు సాంకేతిక, విస్తరణ కార్యక్రమాలకు భంగం కలగకుండా వుండడానికిగాను, మరొక జిల్లా వ్యవసాయ అధికారి అవసరమని భావించాడు. కనుక జిల్లాకు ఒక డిప్యూటీ డైరెక్టరు ఏర్పాటు కావలసిన పరిస్థితి వుంటుంది.

ఇరిగేషన్ విషయంలో (1) పెద్ద ప్రణాళికలో జరుగు అయిన సహకారాలకు సంబంధించి అధికారులు (2) మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్ అధికారంలో వుండి, ఇప్పటి నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టరు అనుమతి కూడా పొందవలసివున్న కార్యక్రమాలకు సంబంధించినంతవరకు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరిపాలన రీత్యా జిల్లా కలెక్టరు అజ్మాయిషీలో వుంటారు. మిగతా జిల్లా అధికారులు జిల్లా ప్రణాళికలోని కార్యక్రమాల అమలును గురించి జిల్లా కలెక్టరు అప్పుడప్పుడు జారీ చేసే ఆదేశాలను అమలు జరుపుతారు.

జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు అమలు దృష్ట్యా జిల్లా కలెక్టరుకు గల రెవిన్యూ, సివిల్ సప్లయిల బాధ్యతలను మినహాయింపు చేయాలి. ప్రతి జిల్లాకు విడిగా ఒక రెవిన్యూ ఆఫీసరును నియమించడం ద్వారా, జిల్లా కలెక్టరు తన కర్తవ్యాలన్నీ అంతటినీ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించేటట్లు చేయవచ్చును. జిల్లా రెవిన్యూ ఆఫీసరు అదే అయిన కూడా సీనియర్ స్కేల్ ఎ. ఐ. ఎస్. ఉద్యోగి అయివుండాలి. ఆయన జిల్లా కలెక్టరు అజ్మాయిషీ కింద పని చేయాలి.

సమితి - పంచాయతీ

జిల్లా ప్రణాళికలో సమితి ప్రాంతానికి చెందిన కార్యక్రమాల అమలుకు పంచాయతీ సమితి బాధ్యత వహిస్తుంది.

పోతే గ్రామస్థాయిలో వున్న రెవిన్యూ వ్యవస్థను ఒక శాఖలో విలీనం చేయడం అనే సమస్య వుంది. కొత్త భూమిశిస్తుల వ్యవస్థ ఎలా వుండేదీ తెలిస్తే కాని దాని సంగతి ఆలోచించడానికి వీలు పడదు. గ్రామ స్థాయిలో రెవిన్యూ వ్యవస్థను పంచాయితీ వ్యవస్థను విలీనం చేసినప్పుడు కాని, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామసేవకుల పదవులను ఏర్పాటు స్థాయిలో విలీనం చేయడాన్ని గురించి యోచించడానికి ఆవకాశం ఏర్పడదు.

అయితే రాజు కమిటి అభిప్రాయంలో గ్రామస్థాయిలో అభివృద్ధికి అనువైన సాధనం గ్రామపంచాయతీ. దానిని సరిగా వినియోగించ కోడానికి దాని ఆదాయాన్ని పెంచాలి. ఇందుకు ఒక మార్గం భూమి శిస్తును పంచాయతీ సమితులకు ఇవ్వడం. అలా చేసినప్పుడు గ్రామస్థాయిలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు మాత్రమే వుంటాడు. ఈయన జిల్లా కలెక్టరేట్‌కు చెందుతాడు. గ్రామ స్థాయిలో పన్నులు విధించడానికి, వసూలు చేయడానికి గవర్నమెంటు ఏర్పాటుగా వుంటాడు. పంచాయితీల కార్యదర్శిగా ఉండి ఆ రీత్యా పంచాయతీల కింద పని చేస్తాడు.

ఆర్థిక సౌఖ్యం దృష్ట్యా గ్రామపంచాయతీలను గ్రూపులుగా విభజించడం అవసరం. మూడు మైళ్ళ వైశాల్యంలోని గ్రామాలను ఒకటిగా చేర్చి, పంచాయతీని ఏర్పాటు చేసినప్పుడు రాష్ట్ర పంచాయతీల సంఖ్య కూడా తగ్గుతుంది.

రాష్ట్రస్థాయి ఏర్పాట్లు

రాష్ట్రస్థాయిని వ్యవసాయ, పారిశ్రామిక ప్రణాళికలకు సంబంధించిన శాఖాధికారులు అంటే వ్యవసాయ శాఖ డైరెక్టరు, సహకార సంఘాల రిజిస్ట్రారు, పరిశ్రమలశాఖ డైరెక్టరు, రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్—ఆఫీషియో సెక్రటరీలుగా పని చేయాలి. వీరు రాష్ట్ర ప్రభుత్వం అధికారాలను చెలాయించాలి. ఈ శాఖల అధిపతిగా జిల్లా స్థాయిలో వ్యవహరించే జిల్లా కలెక్టరు ఆయా ప్రణాళికలకు సంబంధించినంతవరకు ఈ రాష్ట్ర శాఖాధికారుల ఆదేశాలకు, అజ్మాయిషీకి లోబడి వ్యవహరించాలి.

రాష్ట్రస్థాయిని కింది అధికారులలో కూడిన అభివృద్ధి బోర్డు ఏర్పడాలి. అధ్యక్షుడు— ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (డెవలప్‌మెంటు కమీషనర్) ఉపాధ్యక్షుడు, రెవిన్యూ బోర్డు సభ్యుడు. ఇరిగేషన్ ఆయకట్టు అభివృద్ధి కమీషనర్, కార్యదర్శి— సభ్యుడు— ప్రణాళికా శాఖ కార్యదర్శి. సభ్యులు— పీ. డబ్ల్యు. డి స్పెషల్ సెక్రటరీ, ఆహార—వ్యవసాయశాఖ స్పెషల్ సెక్రటరీ, పంచాయతీ రాజ కమీషనర్‌కు స్పెషల్ సెక్రటరీ, వ్యవసాయశాఖ డైరెక్టరు— ఎక్స్‌ఆఫీషియో సెక్రటరీ. సహకార సంఘాల రిజిస్ట్రారు ఎక్స్ ఆఫీషియో సెక్రటరీ, పరిశ్రమల శాఖ డైరెక్టరు ఎక్స్ ఆఫీషియో సెక్రటరీ, లీడ్ ఇంజనీర్ (జనరల్)

వీటితో ఏర్పడిన రాష్ట్ర అభివృద్ధి బోర్డు జిల్లా ప్రణాళికలను పర్యాలోకనం చేస్తుంది. ప్రణాళికలు సక్రమంగా అమలు జరగడానికి తగిన చర్యలన్నీ తీసుకుంటుంది ఇందుకుగాను బోర్డు సభ్యులు విరివిగా పర్యటనలు జరపాలి. బోర్డు సమావేశాలు కూడా ఏపాంవారిగా ఆయా జిల్లాలలో జరగాలి.

రాష్ట్ర అభివృద్ధి బోర్డు కేవలం జిల్లా ప్రణాళికలకు మాత్రమే కాక, పంచవర్ష ప్రణాళికలలోని ఇతరత్రా పారిశ్రామిక, వ్యవసాయ ప్రణాళికల అమలుకు కూడా బాధ్యత వహిస్తుంది.

వివాహ విషయంలో అన్యుల జోక్యానికి వీలు

రిట్ దరఖాస్తు అనుమతిస్తూ అల్లాబాద్ హైకోర్టు తీర్పు

అల్లాబాద్, మే 13: తమ వివాహం విషయమై సవాల్ చేయడానికి హిందూ వివాహ చట్టంలోని 11వ సెక్షన్‌ను అనుసరించి భార్యాభర్తలకే అధికారం ఉన్నా, వివాహం ఇతరుల హక్కులకు భంగం తగిలినప్పుడు ఆ వివాహాన్ని వారు సవాల్ చేయరాదనే నిషేధం ఏమీలేదని అల్లాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మాథూర్ మొన్న తీర్పు ఇచ్చారు.

తమ సోదరుడు రాజేంద్రకుమార్‌కు లీలా గుప్తాతో జరిగిన వివాహం చెల్లనేరదని మొరాదాబాద్ జిల్లాకు చెందిన లక్ష్మీనారాయన్ తడితరులు రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

తమ వివాహం రద్దుచేయాలని రాజేంద్ర 5వ నాథ్, సుధా గుప్తాలు దావాలు దాఖలు చేశారు. 1963 ఏప్రిల్ 8వ తేదీన ఆ దావాలు డిక్రీ అయినాయి.

1963 మే 25వ తేదీన లీలాగుప్తాను శ్రీ కుమార్ వివాహం చేసుకున్నారు. 1965 మే 7వ తేదీన కుమార్ మృతి చెందారు.

ఆయన మరణించిన తరువాత భూమిదారి హక్కులపై లీలా గుప్తాకు రాజేంద్ర కుమార్ సోదరుని కుమారులకు తగాదా వచ్చింది.

రాజేంద్ర కుమార్ లీలా గుప్తాలు వివాహాన్ని సెటిల్మెంట్ అధికారి ఆమోదించారు. నిషేధ కాలంలో విడాకులు పుచ్చుకున్న వారు తిరిగి పెళ్ళి చేసుకోవడం చట్టసమ్మతం కాదని హైకోర్టు తీర్పు ఇచ్చింది.

—:o:—

డాక్టర్ గూడూరు వెంకటచలం మృతి

శ్రీ అన్నె రాజమన్నార్ వెంకటకృష్ణరావు సంతాపం

విజయవాడ, మే 11: రైతాంగానికి ఆపార మైన సేవ చేసి, రైతులకు ప్రేమ పాత్రుడైన డా. గూడూరు వెంకటాచలంగారి ఆకస్మిక మరణానికి కంట తడిపెట్టని రైతు లేడు అని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ క్లబ్ ఫార్మర్సు కార్యదర్శి శ్రీ అన్నే రాజమన్నార్ వెంకటకృష్ణరావు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

నేషనల్ సీడ్సు కార్పొరేషన్, టెక్నాలజీ క్లబ్ మొదలగు సంస్థల ద్వారా అధికోత్పత్తికి దోహదమొసంగి దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న క్లిష్ట ఆహార సమస్యను పరిష్కరించటానికి ఎంత కృషి చేశారో రైతాంగానికి అంతా తెలిసేవుంది అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మార్కాపురం

ఏప్రిల్ 23వ తేదీన అంకురార్పణతో ఆరంభం అయిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు మే 5వ తేదీన వసంతోత్సవంతో జయప్రదంగా ముగిసినవి. రథోత్సవంలో సుమారు 30 వేల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. రథోత్సవం నాడు ధర్మకర్త సంఘం ఆధ్వర్యాన సదరు సంఘం అధ్యక్షుడు శ్రీ బొగ్గరపు వెంకట శేషయ్య యాజమాన్యమున బండలాగుడు పోటీలు జరిగినవి. ఈ ప్రాంతంలోని వివిధ పందెపు ఎడ్లు పాల్గొన్నవి.

• • •

మార్కాపురంలో గోధుమల కొరత విపరీతంగా ఏర్పడినది. ఏప్రిల్ నెలలోనే గోధుమల కోటా అయి పోయిందనీ మామూలుగా వచ్చే కోటాలో సగం కూడ రాలేదనీ అందుచేత ప్రజల అవసరములకు ఇవ్వలేకున్నామనీ డీలరులు చెప్పుతున్నారు. గోధుమలే ఆహారంగా తినే ఉత్తరాది వారు, మార్వాడీలు, గుజరాతీలు మరింత బాధకు గురి అయినారు.

• • •

మార్కాపురం రైలు స్టేషనులో ఏప్రిల్ 30వ తేదీన అర్ధరాత్రి ప్యాసెంజరు రైలు ఆగి, ఆగకముందే దిగుటకు ప్రయత్నించిన ముగ్గురు ప్రయాణికులు జారి పడిపోయి, రద్దీ కారణంగా లేపలేని స్థితిలో, బి. ఎం. రావు కృష్ణారెడ్డి అనే ఒక యువకుడు త్వరగా ధైర్యం చేసి, ప్లాటుఫారం కిక్కిరిసి ఉన్న జనులను బలవంతంగా నెట్టుకుని ఆ ముగ్గురు ప్రయాణికులను ఇవతలకు లాగి రక్షించాడు. ఆ ముగ్గురు ఒకే కుటుంబంలోనివారు. (తల్లి, దండ్రులు, కుమార్తె) తల్లికి తీవ్రంగా గాయాలయినవి. ఆసుపత్రిలో చేర్చిన మీదట స్మృతి వచ్చింది. స్థానిక ప్రముఖులు డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు చిరంజీవి రామకృష్ణారెడ్డి సమయస్ఫూర్తిని, సాహసమును మెచ్చుకొని, తగిన బహుమతి అతనికి ఇవ్వాలని స్థానిక రెవిన్యూ అధికారులకు, పోలీసు వారికి తెలియచేశారు.

శ్రీ కె. ఎల్. నరసింహం మృతి

ఆంధ్ర సిమెంటు కంపెనీ ఉద్యోగుల సంతాపం

విజయవాడ, మే 11: ప్రముఖ కార్మిక నాయకులలో ఒకరు ఎ.పి.టి.యు.సి. అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు శ్రీ కె.ఎల్. నరసింహం మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, వారు కార్మికులలోనికి చేసిన అకుంఠిత సేవను, ప్రదర్శించిన అప్రతిహత దీక్షను, త్యాగనిరతిని ప్రశంసిస్తూ, వారి ఆత్మశాంతికై శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆంధ్ర సిమెంటు కంపెనీ ఉద్యోగుల యూనియన్ శాఖ కమిటీ సమావేశాన్ని ఒక సంతాప తీర్మానాన్ని చేసింది.

శ్రీ నరసింహంగారి కుటుంబానికి ఆర్థిక సహాయంచేయటానికి నిర్ణయించి ఒక్కొక్క సభ్యులు కనీసం 1 రూపాయి ఇవ్వాలని, ఆ డబ్బును శ్రీమతి నరసింహానికి అందజేయాలని మరో తీర్మానం చేశారు.

యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ లంకా సుబ్బారావు అధ్యక్షతవహించిన ఈ సంతాప సభలో యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం.ఎస్. ఆర్. కృష్ణారావు, శ్రీయుతులు శ్రీ బూరుగు పెద్ది నాగేశ్వరరావు, పి. సత్యనారాయణ, వై. సుబ్బారావు, చివుకుల సుబ్

దినఫలం

మాతన వ్యవహారాలకు: మే 15 సోమవారం—తిథి పంచిదికాదు. నక్షత్రం పంచిది. 16 మంగళవారం—తిథి పంచిది. ఉదయం గం 7—24 వరకూ నక్షత్రం పంచిది. తరువాత పంచిదికాదు.

ప్రయాణాలకు: మే 15 సోమవారం—తిథిపంచిదికాదు. నక్షత్రం పంచిది. (ఉదయం గం 7- 23 వరకు ధూమయోగం పంచిదికాదు. తరువాత ధాత్రియోగం పంచిది.) 16 మంగళవారం— తిథి పంచిది. ఉదయం గం 7—24 వరకు నక్షత్రం పంచిది (పర్జన్యన యోగం పంచిది.) తరువాత పంచిదికాదు.(ఆనంద యోగం పంచిది.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును, గమనించవలెను.)

జన్మదినఫలం: మే 15— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగడం వలన ఆదాయం బాగానే ఉంటుంది. కాని అకారణంగా కొంత మంది మిత్రులతోనే భేదాభిప్రాయాలు రావచ్చును. నుయాకిని యేదోఒక విధంగా డబ్బు చేరికి వస్తుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి.

15—5—67 సోమవారం

(శకం 1889 వైశాఖ మాసం 26)

మేషం

ప్రయత్నించిన పనులకు ఆటంకాలురావడం అనుకొనిన పనులు నెరవేరడం వంటి సంఘటనలు జరుగుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మెరుగుపాటాలు తగవు. సాంఘిక కార్యక్రమాలు బాగా ఉంటాయి. భరణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. వృత్తిలో సాటి వారిపోటీని ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మిథునం

ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు తొలగి పోతాయి. వ్యాపారంలో సంఖ్యమైన వ్యక్తులను కల్సు కొంటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. పుష్యమీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

ఇంత వరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే చికాకులు యేర్పడతాయి. అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. పుబ్బా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. రాబడికు డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాల్లో క్రమం కలుగుతుంది. నూతన విషయాలను తెల్సు కొంటారు. హస్త నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో మిత్రుల సహకారం లభించగలదు. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మెరుగుపాటాలు తగవు. చట్టపరమైన సాంగత్యం లభిస్తుంది. విశాఖ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృశ్చికం

ఇదివరకు మీకు చికాకు కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. వృత్తిలో ప్రయోజనం గల సంఘటనలు జరుగవగలరు. ప్రయాణాలు చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. అనూరాధా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

ధనుస్సు

వృత్తి వ్యాపారాల్లో ప్రయాసఫలితం ప్రయోజనం పరోక్షంగా కలగదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. మూలా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మకరం

పరిచిత మాట యెలాగున్నా, ప్రయత్నించిన ప్రతిపని సులువుగా నెరవేరుతుంది. రాబడి సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కుంభం

వ్యాపారంలో కొత్తవారి పోటీని ఎదుర్కొనవలసి వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. శతభిషా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అధికారుల వలన జరగ వలసిన వ్యవహారాల్లో అనుకూలం లభిస్తుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు. ఉత్తరాభాద్రా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

—మ హేష్



సింహావలోకనం:

రాష్ట్రపతి ఎన్నిక: రాజకీయ స్వస్థత

భారత రాష్ట్రపతిగా డా. జకీర్‌హుస్సేన్ ఎన్నికయినారు. ఆ ఎన్నికలో అయనకు లభించిన మెజారిటీ బ్రహ్మాండంగా వుంది. ఆ ఎన్నికను గురించి దేశం సంతోషించింది అంటే, అనడం చెందింది అంటే, అందుకు కారణం వుంది. దేశంలోనేగాక, విదేశాలలో గూడా రాష్ట్రపతిగా డా. హుస్సేన్ ఎన్నిక ప్రకటించబడింది., మెచ్చుకొనబడింది. దేశంలో ఈ సందర్భంలో కొన్ని అపశ్రుతులు వినబడక పోలేదు. వినిపించాయి.

ఒక జాతిగా పనిలక్షణం అదోవిధంగా వుంటుంది. పరిస్థితులు తప్పుదారుల్లో పడితే, గొల్లున గోంపెట్టడం పనకు అలవాటు అయిపోయింది. ఇప్పుడు అ ప్పుడు తప్పుదారుల్లో పడిన సంగతులు మనకు తేలిపోలేదు. చాలా వున్నాయి. అందువల్ల ఈ పరిస్థితితో ఒక పంచిపని జరిగినప్పుడు, ఆ పంచిపని జరిగినట్లు గుర్తించడము, జరిగినట్లు చెప్పుకొనడము అవసరం. జాతికి సంబంధించిన వ్యవహారాలను గురించి పక్రంగా చూచేవాళ్ళు కొందరు ఎప్పుడూ వుంటారు. వారి మనస్సులు అట్లా కమ్ముకుపోయి వుంటాయి. అటువంటి వారు మనుకు పోయిన దృష్టిని, అందువల్ల విస్పారమైన దృష్టిని ప్రసరిస్తారు. వ్యక్తం చేస్తారు. అటువంటి వారిని గురించి ఇప్పుడు చెప్పుకోవలసిన అవసరం లేదు.

ఈ జరిగిన రాష్ట్రపతి ఎన్నికలో దేశం యొక్క రాజకీయ స్వాస్థ్యం ప్రతిబింబించింది. ఇది చాలా ముఖ్యమైన విషయం. అమెరికాలో కాథలిక్కు వ్యక్తిస్వతంత్రుడైన ఒక వ్యక్తిని దేశాధ్యక్ష స్థానానికి ఎన్నుకోవాలి అంటే, ఆ దేశం చరిత్రలో 180 సంవత్సరాలు పట్టింది. భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చి పదహారు సరిగ్గా ఒక 20 సంవత్సరాలన్నా కాకముందే, ఒక స్త్రీ రెండుసార్లు ప్రధాన మంత్రిగాను, ఒక ముస్లిము దేశాధ్యక్షుడుగాను ఎన్నిక అయినారు. ఇప్పుడు ఈ దేశంలో అత్యంతము ఉన్నతమైన పదవికి డా. హుస్సేన్ ఎన్నుకొనబడటంలో ఎంతో అర్థం వుంది. దేశంలో మతైక దృష్టి కల్గిన కొందరు డా. హుస్సేన్‌ను గురించి అతిదుష్టమైన, అసభ్యమైన, విందాగర్భితమైన ప్రచారాన్ని సాగించివున్నారు. ఇప్పుడు రాష్ట్రపతిని ఎన్నిక చేసిన ప్రజల యొక్క ప్రతినిధులు నిర్భాగ్యమైన అటువంటి ప్రచారాన్ని తిరస్కరించి డా. హుస్సేన్‌ను ఆ పదవికి ఎన్నుకున్నారు.

రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా ఇంకో మంచి పని కూడా జరిగింది. దేశంలో బహుపక్ష రాజకీయ పద్ధతి ఏర్పడి పోయింది. ఆ పద్ధతి పనిచేస్తుందా లన్న అనుమానాలు గల్గాయి. కాని ఆ పద్ధతి సవ్యంగా పనిచేయడమే గాక, వివేకంతో వ్యవహరించబడింది అని కూడా యీ ఎన్నిక దుర్యోధనేసింది. ఇది మనదేశపు ఫెడరల్ పద్ధతికి బలాన్ని చేకూర్చేదిగా వుంది. కాంగ్రెస్ చేతుల్లో లేని మూడు రాష్ట్రాలు— పశ్చిమ బెంగాలు, యు. పి., పంజాబులు— శ్రీ సుబ్బారావును కాదని డా. హుస్సేన్‌కు వోటు చేశాయి. అంటే, అట్లు వోటు చేయాలని వోటు చేసినట్లే, భావించడమన పరిస్థితి ఇప్పుడు వుంది. పరి శ్రీ సుబ్బారావును ప్రతి పక్షాలన్నీ కలిసి నుంచోపెట్టాయి. అయినా ఆ మూడు రాష్ట్రాలలో అయనకు మెజారిటి లభించ లేదు. ఈ మూడు రాష్ట్రాలతోనే అయిపోలేదు. చాలా రాష్ట్రాల శాసనసభలలో తనకు వున్న బలంకన్నా, అధికమైన వోట్లను కాంగ్రెస్ సాధించగల్గింది.

ఈ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్‌లో చాలా మంది తమ పార్టీని మోసంచేశారు, పనులు పక్షాలకు అనుకూలంగా వోటు చేయగలరని ప్రకటించారు. చెందిన అగ్రనాయకులేగాక, కాంగ్రెస్‌లో కొందరు కూడా భావించారు. కాని అట్లా జరగలేదు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటి తరంలో బల్పరమైన వున్న, ఎవ్వరు అనుకొనే, బరువుగా క్రమశిక్షణను ప్రదర్శించింది. కాంగ్రెస్ శాసన సభ్యులలో, పార్లమెంటు సభ్యులలో చెప్పరుగా కొందరు నిజంగా మోసం చేసినా, ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ తన్ను తాను కట్టుకొని వచ్చిన పద్ధతి అపూర్వంగా వుంది. ఇప్పుడు ఇట్లు ఈ ఎన్నిక సందర్భంగా ప్రదర్శించిన శక్తి యొక్క అండతో, కాంగ్రెస్‌పార్టీ ముందు ముందు తాను ఎదుర్కొనవలసి వచ్చే క్లిష్ట పరిస్థితులను, ప్రచండమైన పవాళ్లను గూడా ధీటుగా ఎదుర్కొన గల్గుతుంది. అందులో అనుమానం ఏమీ లేదు.

* * *

కొంత మంది కాంగ్రెస్‌జనులు— ఈ పరిస్థితిలో— శ్రీ చరణ్‌సింగ్‌ను, శ్రీ అజయ్ ముఖర్జీని, శ్రీ గుర్నామ్‌సింగ్ ప్రభుత్వాలను రాజీనామా చెయ్యవలసిందని అంటున్నారు. అటువంటి ప్రలోభాన్ని వారు ఆశచూపో లేకుండా వున్నారు. శ్రీ సి. బి. గుప్తా గూడా ఇటువంటి వారిలో ఒకరు కావడం అదోవిధంగా కన్పిస్తున్నది. అధికారం చేతుల్లో లేని సందర్భంలో ఇటువంటి అపరిచితమైన బాధ సంప్రాప్తం అవుతుందా అనిపిస్తుంది.

ఇది అర్థంలేని కోరిక. డా. లోహియా ప్రదర్శించిన అర్థరహితమైన ఒక సిద్ధాంతాన్ని పట్టుకొని పుట్టిన కోరిక. డా. హుస్సేన్ గనుక వోడిపోతే, కేంద్ర ప్రభుత్వం రాజీనామా చెయ్యాలని డా. లోహియా ఒక సిద్ధాంతాన్ని పెట్టారు. పార్లమెంటులో మెజారిటి వుండటంలో ప్రమేయాన్ని పెట్టకోకుండా రాజీనామా చెయ్యవలసి వుంటుంది అన్నారు. అయిన ఆ మాట అన్నారు సరే, ఇప్పుడు కాంగ్రెస్ వారిలో బాధ్యత గల నాయకులు ఆ ఎస్. ఎస్. పి. నాయకుణ్ణి యీ విధంగా సంభావించడం ఏమిటో అర్థం కాకుండా వుంది. బాధ్యత ఎరిగిన కాంగ్రెస్ నాయకులు ఇంతకన్నా ఉన్నతంగా వ్యవహరించడం తగునని ఎవరైనా అనుకుంటారు. ఆ అనుకొనడం తప్పుకాదు.

రాష్ట్రపతి ఎన్నిక యొక్క పరిణామాన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వాల ఎర్పాటులో అట్టి ప్రతిపక్షాలు ఎర్పా

ఆంధ్రలో పెద్ద ఎత్తున దేవాలయోద్ధరణ

తిరుపతి దేవస్థానంచే రు 2.40 కోట్లు మంజూరు: శ్రీ నారాయణచెట్టి వివరణ

(స్వకీయ విలేఖరి) విజయనగరం, మే 14:

తిరుమల తిరుపతి దేవస్థానం నిధులనుంచి మంజూరైన 2 కోట్ల 40 లక్షల రూపాయలతో భారీ ఎత్తున ఆంధ్రప్రదేశ్ లో దేవాలయాల పునరుద్ధరణ కార్యక్రమం కొనసాగుతున్నదనీ, దేశంలో మరెక్కడా యింత పెద్ద ఎత్తున పునరుద్ధరణ కార్యక్రమం జరగ లేదనీ దేవాదాయ, ధర్మాదాయ బోర్డు కమిషనర్ శ్రీ నారాయణచెట్టి మొన్న యిక్కడ తెలియజేశారు.

సింహాచలం వెడుతూ ఆయన యిక్కడికి వచ్చారు. దేవాలయాల పునరుద్ధరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు, సలహాలు యిచ్చేందుకు ఒక స్థపతి (శిల్పి), ఒక గవర్నమెంటుతో దేవాదాయ ధర్మాదాయ బోర్డులో ఒక ఇంజనీరింగ్ విభాగం కూడా నెలకొల్పబడిందని ఆయన చెప్పారు.

శ్రీ శైలం దేవాలయానికి 20 లక్షలు, భద్రాచలం దేవాలయానికి 25 లక్షలు, అహోబిలం దేవాలయానికి 20 లక్షలు, వేములవాడకు 15 లక్షలు, సుదాసుర్రాష్ట్రంలోని రామేశ్వరం దేవాలయానికి 7 లక్షలు, బసర్ (తెలంగాణ) దేవాలయానికి 3 లక్షలు పునరుద్ధరణ నిమిత్తం మంజూరైనవి. మరొక నూరు దేవాలయాల పునరుద్ధరణ కార్యక్రమం కూడా పరిశీలనలో వుంది.

పునరుద్ధరణ పనులు మందకొడి త్వరలో ఏర్పాటవుతుందని, ఈ మండలి పునరుద్ధరణపై దేవాలయాలకు సలహా యిస్తుందని, శ్రీ నారాయణచెట్టి వివరించారు.

కొత్త చట్టం ప్రకారం అన్నివిధాల, ధర్మ, విద్యా ట్రస్టులు దేవాదాయ బోర్డు అధికారం క్రిందికి వస్తాయని శ్రీ నారాయణ చెట్టి తెలియజేశారు.

రాష్ట్రపతి భవనంలో డా॥ రాధాకృష్ణన్

చివరిరోజున తీరికలేనిపరిస్థితి

న్యూఢిల్లీ, మే 13: రాష్ట్రపతి పదవీ విరమణచేసిన డా. ఎస్. రాధాకృష్ణన్ రాష్ట్రపతి భవనంలో ఈనాడు మాత్రం తీరిక లేకుండా గడిపారు. ఆ భవనంలో ఆయన నివసించిన చివరి రోజు ఇదే.

ఎలుపురు బంధు మిత్రులు డా. రాధాకృష్ణన్‌ను చేరి సందర్శించారు. కేరళ గవర్నర్ శ్రీ వి. విశ్వనాథ్ కూడా వారిలో ఉన్నారు.

డా. రాధాకృష్ణన్, సతీమణి వెయ్యి మంది వరకు ఉన్న తమ సిబ్బందితో ముచ్చటించి, వారితో ప్రతి ఒక్కరికీ చిన్న చిన్న బహుమతులు ఇచ్చారు.

డా. రాధాకృష్ణన్‌తో పాటు, ఆయన సన్నిహిత సహచరులు—పుస్తకాలు—పద్రెస్ వెడుతున్నాయి. (ఆయన వద్ద 10 వేలకు పైగా పుస్తకాలు ఉన్నాయి.) ఈ అమూల్య సంపద తమ ఆయన అతి భద్రంగా ప్యాక్ చేయించారట.

—:o:—

మాజీప్రధానన్యాయమూర్తి సుబ్బారావు

మహదవకాశం కోల్పోయిన పరిస్థితి

న్యూఢిల్లీ, మే 13: మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు విధి వైపరీత్యం వల్ల తమ పదవికి రాజీనామా ఇచ్చారు గాని, లేకపోతే, నూతన రాష్ట్రపతి డా. జాకిర్ హుస్సేన్‌చేత ఆయన ప్రమాణ స్వీకారం చేయించేవారు.

శ్రీ సుబ్బారావు రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవికి రాజీనామా ఇచ్చారు. లేకపోతే జులై మాసం వరకూ ప్రధాన న్యాయమూర్తిగా ఉండేవారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. ఎన్. వాంచూకూ మరుగున ఆయనే నూతన రాష్ట్రపతిచేత ప్రమాణ స్వీకారం చేయించి ఉండేవారు.



ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఢిల్లీ వెడులూ హైదరాబాదు విమానాశ్రయంలో ఆగినప్పుడు మంత్రి శ్రీ సిద్ధారెడ్డి ప్రభృతులు స్వాగతం ఇచ్చినప్పటి ఫొటో.

సౌరాష్ట్ర యూనివర్శిటీ కేంద్రస్థానంపై రగడ

ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాజీనామాకు గుజరాత్ మంత్రి సంసిద్ధత

అహ్మదాబాద్, మే 14:

రాష్ట్ర మంత్రివర్గానికి తాము రాజీనామా యివ్వాలని కోరుతున్నామనీ, గుజరాత్ ఆర్థిక, పరిశ్రమల మంత్రి శ్రీ జస్వంత్ మెహతా, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి తెలియజేశారు.

సౌరాష్ట్ర విశ్వవిద్యాలయం ప్రధానకేంద్రాన్ని భావనగర్‌కాక రాజకోట్‌లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చేసిన నిర్ణయం నకు నిరసనగా పార్టీకి, సదరు రాజీనామా యివ్వాలని భావనగర్ కాంగ్రెస్ నాయకులు చేసిన నిర్ణయం దర్శించి ఆయన పై విధంగా తెలియజేశారు.

భావనగర్ నాయకులకు కోపం కారణమైన ఈ నిర్ణయాన్ని గుజరాత్ ప్రభుత్వం ప్రకటించినప్పుడు శ్రీ జస్వంత్ మెహతా బొంబాయిలోవున్నారు. ఆయన హుటాహుటిగా యిక్కడకు తిరిగివచ్చి ఆ వివాదంలో తన భావనను ప్రదేశ్ కాంగ్రెస్‌కు తెలియజేశారు.

రాజీనామా చేయాలన్న నిర్ణయాన్ని పునరాలోచించుకోవలసిందిగా శ్రీ మెహతాను కోరామని, మంత్రివర్గంలో కేవలం భావనగర్ జిల్లాకు కాక మొత్తం సౌరాష్ట్రకు తాము ప్రాతినిధ్యం వహిస్తున్నారని అధ్యక్షుడు తెలిపినట్లు పి. సి. సి. కార్యదర్శి శ్రీ బ్రహ్మకుమార్ భట్ నిన్న యిక్కడ ప్రత్యేక విలేఖరులతో చెప్పారు.

పి. సి. సి. కి రాజీనామా లేఖలు అందజేసినవారిలో తాము భారతీయ జనసంఘ్ పార్టీ ప్రధాన నాయకులు శ్రీ ప్రతాప్‌సిన్హ్, పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రద్యుమ్నసిన్హ్ మెహతా కూడా వున్నారు.

పి. సి. సి. నుంచి ప్రభుత్వంనుంచి అభ్యర్థితమైన ఒక తేదీలోగా తమకు సంతృప్తికరమైన సమాధానం లభించకపోతే, బాధ్యతగల అధికారులకు తాము నేరుగా రాజీనామాలు పంపగలమని భావనగర్ కాంగ్రెస్‌వాదుల ప్రతినిధి ఒకరు యిక్కడ చెప్పారు.

విశ్వవిద్యాలయం వివాదం పై చర్చకు రావలసిందని పి. సి. సి. కార్యనిర్వాహక వర్గం పంపిన ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ, విశ్వవిద్యాలయం కేంద్రస్థానం ఏర్పాటు చేసిన నిర్ణయాన్ని పునరాలోచించ వలసిందిగా పి. సి. సి. గాని ప్రభుత్వం గాని యిప్పటి వరకటించకుండా చర్చకు సమావేశం కావడంలో అర్థం లేదని, భావనగర్ నాయకులు ప్రకటించారు.

నిర్ణయాన్ని పునరాలోచించటం జరగటం లేదు అని ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ చేసిన మిగతా గడువ కాలంలో

ఘెరావోల వల్ల శాంతికి భంగం కలిగే పరిస్థితి

— శ్రీ వాజ్‌పాయ్ హెచ్చరిక

కలకత్తా, మే 14:

ఘెరావోలు ప్రస్తుతం ప్రశాంతంగా ఉన్న పారిశ్రామిక సంబంధాలలో హింసాత్మక దర్యలకు, కల్లోలానికి దారి తీస్తాయని భయాందోళనలను జనసంఘ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయ్ నిన్న వ్యక్తపరచారు.

పశ్చిమ బెంగాల్ జనసంఘ అధినేత శ్రీ దేవప్రసాద్ ఘోష్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ వాజపాయ్ ప్రసంగించారు.

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో మార్క్సిస్టు కమ్యూనిస్టులు ప్రముఖ భాగస్వాములుగా ఉన్నారని పశ్చిమ బెంగాల్ సంయుక్తవర్గం పని చేస్తున్న తీరును మీరూ దేశం శ్రద్ధగా గమనిస్తున్నదని శ్రీ వాజపాయ్ చెప్పారు. ఘెరావోలను ప్రోత్సహించడం వల్ల ప్రజలలో అసంతృప్తులు ఏర్పడినాయి. కార్మిక సంఘాలలో చేరుకున్న బృందాలు పూర్తిగా యజమానులు అవుతున్నట్టు చూడాలి. అందుకు సంబంధించిన ఎత్తిడి రాష్ట్ర ప్రభుత్వంనుంచి రావాలని కార్మికులనుంచి కాదని ఆయన అన్నారు. అభివృద్ధి చెందుతున్న పరిస్థితులను అనుగుణంగా పారిశ్రామిక వివాదం చట్టాన్ని సవరణ చేయవలసి వస్తే సవరణ చేయవచ్చునన్నారు. పారిశ్రామిక రంగంలో బెదిరింపు దోరణులను ప్రోత్సహించడం హానికరమన్నారు.

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రశాంతిని నెలకొల్పాలని అన్నిపక్షాలు పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి అజయ్ ముఖర్జీ వ్యక్తపరచారన్నారు. ఈ మంత్రివర్గం సహచరులంతా రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామికంగా నడిచేట్లు ముఖ్య మంత్రి చూడాలన్నారు. రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడం సహించబడదని శ్రీ వాజపాయ్ హెచ్చరించారు. ఇతరులను నిష్టం కలిగించే విధంగా ఒక వర్గానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంవల్ల అసమతులమైన చిక్కులకు దారి తీస్తుందన్నారు.

ఘెరావోలో దౌర్జన్యం

లోహియా ఖండన

తిరువేంద్రం, మే 14 ఘెరావోలో పట్టడం అమానుషమైన దురాచారమని, సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా మిన్న ఇక్కడ చెప్పారు.

ఘెరావోను తాము సమర్థిస్తున్న ఉద్యమంగా ఆయన పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో దోపిడీ ఏమీ లేదన్నారు.

ఉత్పత్తిని పెంపుదల చేయాలన్నారు.

తమ పార్టీ మినహా మిగతా అన్ని పార్టీలకు విదేశాల నుంచి భక్తి శ్రద్ధలు ఉన్నాయన్నారు. భారతీయ రాజకీయ జీవితంలో రష్యా, అమెరికాల జోక్యం కలదన్నారు. తమ పార్టీకి విదేశీ ద్రవ్యం లేదన్నారు.

దేశంలో ప్రస్తుతం కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఉన్నారుని ఇది తీపి పులుపు కాయని ఆయన వర్ణించారు. కాంగ్రెసు రాజ్యం 'పులుపు' అని ప్రస్తుతం గల తీపి పులుపు పరిస్థితి మాధుర్యానికి దారి తీస్తుందని ప్రెస్ క్లబ్‌లో ప్రసంగిస్తూ చెప్పారు.

ఘెరావోలను ప్రోత్సహించరాదు

మంత్రి సుబోధ్ ముఖర్జీ వివరణ

కలకత్తా, మే 14—ఘెరావోలను విరసిస్తూ స్థానికి కార్మిక సంఘం నిర్ణయం వల్ల ఎవరికీ ప్రయోజనంలేదని పశ్చిమ బెంగాల్ కార్మిక మంత్రి శ్రీ సుబోధ్ ముఖర్జీ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఘెరావో యజమానులకు కార్మికులకు సంబంధించిన సమస్య అని ఆయన అన్నారు. తమ న్యాయ సమ్మతమైన కోర్కెలు పరిష్కరించలేదని కార్మికులు భావిస్తే వారు ఆందోళన చేయవచ్చు. ఆందోళన ఏ విధంగా ఉండాలన్నది తాము నిర్ణయించుకుంటారు. ఘెరావోను ప్రభుత్వం ప్రోత్సహించదన్నారు. న్యాయమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమంతో పోలీసులు జోక్యం కల్పించుకోరని ఢిల్లీ సమావేశంలో తాము తీసుకున్న వైఖరి ఇది అని ఆయన అన్నారు.

కలకత్తాలో ఘెరావోలు

కలకత్తా, మే 14: కలకత్తా రీజియన్ ప్రావిడెంట్‌ఫండ్ కమిషనర్‌ను, సహచర అధికారి కార్యాలయంలో 15 గంటలపాటు నిర్బంధించారు. వేతన ఉద్యమం పోలీసులు వారిని విడుదల కలిగించారు.

మొన్న సాయంత్రం నాలుగు గంటల నుంచి అధికారులను నిర్బంధించి ఘెరావో చేశారు.

కలకత్తా కార్పొరేషన్ చీఫ్ యాక్సిస్, డిప్యూటీ చీఫ్ యాక్సిస్ కార్పొరేషన్ నిర్బంధించి 21 గంటలు నిర్బంధంలో ఉంచారు. నిర్బంధం పోలీసులు వారిని విడుదల కలిగించారు.

హైద్రాబాదుకు గురు గోవింద్ ఆయుధాలు

కుల, మత వివక్షత లేకుండా వేలాది పౌరులచే ఘనస్వాగతం: ఊరేగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 14: మాతృభూమి గౌరవ ప్రతిష్ఠల పరిరక్షణకు సిక్కుల గురువైన గురుగోవిందసింగ్ ఉపయోగించిన చరిత్రాత్మకమైన ఆయుధాలు నిన్న ఆంధ్ర రాజధాని నగరానికి తీసుకురాబడినాయి.

సర్దార్లు త్రిలోచన్‌సింగ్, గురుచరణ సింగ్, హర్బన్స్‌సింగ్, చేక్‌సింగ్, గురుదత్ సింగ్, నిరంజన్‌సింగ్‌ల పర్యవేక్షణలో ఈ ఆయుధాలు ఒక ప్రత్యేక వ్యాన్‌లో నిన్న మధ్యాహ్నం ఒంటి గంటకు కరీంనగర్‌నుంచి యిక్కడకు వచ్చాయి.

వేలాది సిక్కులు, హిందువులు, పంజాబీలు ముస్లింలు, పార్సీలు, క్రైస్తవులు, వేసవి కాలపు ఎండ తీవ్రతను కూడా లక్ష్య పెట్టకుండా పబ్లిక్ గార్డెన్స్‌లోని తారూబాగ్‌కు చేరుకున్నారు.

గురుగోవిందసింగ్ ఆయుధాలను ఉచిత గౌరవమర్యాదలతో అందుకొనడానికి, రాష్ట్ర ప్రభుత్వం, ఆహ్వానసంఘం తారూబాగ్‌లో విశాలమైన షామియానాలు వేయించి, విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరిగింది.

అక్కడ చేరిన వారు హర్షధ్వానాలు, జయజయ ధ్వనాలు చేస్తూంటగా సాయంత్రం రెండువరగంటలకు గురుగోవిందుని ఆయుధాలున్న ప్రత్యేక వ్యాను తారూబాగ్ చేరుకున్నది. ఆహ్వానసంఘాధ్యక్షులు(మేయర్) శ్రీ అక్బర్‌లతీఫ్‌సాహెబ్ సమాచారశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎర్రం సత్యనారాయణ, ఆర్య ప్రతినిధిసభ అధ్యక్షులు పండిట్ నరేంద్రజీ, శ్రీయుతులు కె. హనుమంతరావు, గోవిందరాజులు, కె. కేశవరావు, బాబాసేవాదాస్, ఆహ్వానసంఘంలోని యితర సభ్యులు ఉపనగరాల ప్రముఖులతో వాటిని అందుకున్నారు.

ఆర్మీసేవాదళం గౌరవ వందనం సమర్పించింది. ఆ తర్వాత శ్రీయుతులు కొండా లక్ష్మణ్‌బాపూజీ, నరేంద్రజీ, బారిస్టర్ అక్బర్‌లతీఫ్, ఎర్రం సత్యనారాయణ, కె. కేశవరావు ప్రభృతులు, గురుగోవిందసింగ్ 'అమృతపాల్' ప్రాముఖ్యాన్ని వివరించారు.

భూమి గౌరవప్రతిష్ఠల పరిరక్షణలోను, బలప్రయోగంతో దేశాన్ని పరిపాలించాలని చూసే దురాక్రమణదారులను తిప్పికొట్టడంలో ఆయన ప్రదర్శించిన శౌర్యసాహసాలను ఉగ్గడిస్తూ ప్రసంగాలు చేశారు.

గురు గోవిందుని ఈ ఆయుధాలను సంపాదించటానికి 1964 లో ఉద్యమం ప్రారంభం కావటం, 1966 లో బ్రిటిష్ వారినుంచి వీటిని సంపాదించటం చదువరులకు తెలిసిందే. దేశానికి యివి చేరంగానే అందు కొన్న ఘనత కీర్తి శేషులైన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిది.

శ్రీ అక్బర్‌లతీఫ్‌జీ మాట్లాడుతూ, పవిత్రమైన ఈ శస్త్రాలు శాంతియుత ఆయుధాలనీ, మూడువందల సంవత్సరాల క్రిందట జన్మించిన గురుగోవిందసింగ్ మానవత్వ ధ్వజాన్ని మహోన్నత స్థాయిలో ఎగురవేశారని చెప్పారు.

పండిట్ నరేంద్రజీ మాట్లాడుతూ, గురుగోవిందసింగ్ ఆలస్యం కాకుండా కృషి చేయకపోతే దేశానికి యింత త్వరగా స్వాతంత్ర్యం వచ్చేది కాదన్నారు. మానవులందరూ సహనంతో అన్న సందేశాన్ని ఆయన ప్రచంచారన్నారు.

సాయంత్రం నాలుగున్నర గంటలకు గురుగోవిందుని ఆయుధాలు వేలాది ప్రజలు వెంటరాగా పూరేగించబడినాయి. ఆయుధాలున్న వ్యాను కుంటు, గురు గోవిందసింగ్ చిత్రపటం వున్న తేరు నడిచింది. సిక్కుల పతాకాన్ని మోస్తూ ఒకవీనుగు ఆ వెనుక నడిచింది.

జనసమ్మర్దమైన నగర వీధులగుండా పూరేగింపు ప్రశాంతంగా సాగింది. దానికి వీలుగా పోలీసు శాఖ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. నిజాంకళాశాల, అబిడ్ సర్కిల్, నాంపల్లిస్టేషన్‌రోడ్, సికందరాబాదురోడ్, టప్పాచబుత్రా, అబ్జల్‌గంజ్ మీదుగా ఈ పూరేగింపు చార్మినార్ వద్దకు చేరింది. అబిడ్ సర్కిల్‌లో ఈ ఆయుధాల పై హైదరాబాద్ ఫ్లయింగ్‌క్లబ్‌కు చెందిన విమానం రోజా పూరేకులు వర్షించింది.

దోపిడీపూనా చేరామంది పవిత్రమైన ఆయుధాలకు శ్రద్ధాంజలి ఘటించారు.

గోలకొండలోని గురుద్వారాసాహెబ్‌లో రాత్రికి ఈ ఆయుధాలు వుంచారు.

(4 వ కాలం తరువాయి)

ప్రకటనకు వారు తీవ్ర విరసత తెలిపారు.

ఈ లోగా కొందరు భావనగర్ నాయకులు పి. సి. సి. అధ్యక్షుని, కార్యదర్శిని కలుసుకుని తాము ఈ సమస్యపై సంధానం పడలి పోవాలని అనుకోవటం లేదని స్పష్టంచేశారు

ప్రతిపక్షాలు ప్రారంభించినఉద్యమం తమను ప్రోత్సహించినదన్న విసర్పను తిరస్కరిస్తూ భావనగర్ జిల్లా ప్రజల అభిమతాలనే తాము ప్రకటిస్తున్నామని భావనగర్ నాయకులు చెప్పారు.

భావనగర్ జిల్లా నాయకుల వైఖరిని పి. సి. సి. 'తీవ్రంగా పరిగణిస్తున్నద'ని శ్రీ బ్రహ్మకుమార్‌భట్ విలేఖరులతో చెప్పారు. అయితే వారిపై క్రమశిక్షణా చర్య గైకొనవలసిన అవసరం కలదని తాము భావించటం లేదన్నారు.

ఈ వివాదంలో జోక్యంచేసుకొని న్యాయమైన పరిష్కారాన్ని చేయవలసిందని కోరుతూ కాసన సభ్యుడు శ్రీ మనూభాయ్ పంచోలీ ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌కి ఒక లేఖ వ్రాశారు.

సోమనాథ్ ట్రస్ట్ సమావేశానికి హాజరయ్యేందుకు గాను శ్రీ దేశాయ్ వచ్చేవారంలో సౌరాష్ట్ర రావలసివుంది.

ఈ వివాదంపై చర్చలకుగాను గుజరాత్ పి. సి. సి. అధ్యక్షులు శ్రీ త్రిభువన్‌దాస్ పటేల్ బుధవారంనాడు భావనగర్ రానున్నారు.

సౌరాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖుల హెచ్చరిక

భావనగర్ నాయకుల ఒత్తిడికి లొంగి సౌరాష్ట్ర విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రం పై జరిగిన నిర్ణయాన్ని ప్రభుత్వం తిరగతోడితే తీవ్రమైన చిక్కులు ఉత్పన్నం కాగలవని, ఒక్క భావనగర్ జిల్లా తప్ప సౌరాష్ట్రలోని మిగతా అన్ని జిల్లాల ప్రజలు ప్రభుత్వ నిర్ణయాన్ని బలపరుస్తున్నారనీ సౌరాష్ట్రకు చెందిన పదిమంది కాంగ్రెస్ ప్రముఖులు ప్రకటించారు.

రాజకోట్, జామ్‌నగర్, జునాఘడ్, అమ్రేలీ సురేంద్రనగర్ జిల్లాల కాంగ్రెస్, పంచాయత్ నాయకులు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

భావనగర్‌లో విశ్వవిద్యాలయం రెక్టార్ లోపిను పెట్టాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భావనగర్‌కు యిప్పటికే యిప్పుడదివరకన్నా ఎక్కువ యివ్వటం జరిగిందని వారు పేర్కొన్నారు.

సౌరాష్ట్ర ప్రయోజనాలను గుజరాత్ శ్రేయస్సుదృష్టిలోపెట్టుకుని భావనగర్‌లో విశ్వవిద్యాలయం కేంద్రం పెట్టాలన్న కోరికను ఉపసంహరించుకోవలసిందని, వారు భావనగర్‌జిల్లా నాయకులకు విజ్ఞప్తి చేశారు.

(యు. ఎన్. ఐ.)

పంజాబ్ కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. అరెస్ట్

అమృతసర్, మే 13: కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ జై ఇంద్రసింగ్‌ను హింసకు, విధుల దుర్వినియోగ నేరం కింద పోలీసులు నేడు అరెస్టు చేసి జైలులో వుంచారు.

దొంగరవాణాదారుగా ప్రసిద్ధి చెందిన మహా సింగ్ సోదరుడు గురాసింగ్ 1964లో ఫిర్యాదు పై అరెస్టు జరిగింది. తమ సోదరుని విడుదలకుగాను ఒక పోలీసు అధికారికి ఇ్వమని 5000 రూ. లు జైఇంద్రసింగ్‌కు ఇచ్చినట్లు గురాసింగ్ ఆరోపించాడు. అయినా సంవత్సరం పైగా మహాసింగ్ జైలులో వున్నాడని, తనను మోసం చేశాడని గురాసింగ్ ఆరోపణ సారాంశం. (యు. ఎన్. ఐ.)

మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయ కార్యకర్తల సభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 14: మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయ కార్యకర్తల సమావేశ, మే 15 వ తేదీన వనపర్తిలో జరుగుతుంది. కేంద్ర మాజీమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సమావేశం ప్రారంభిస్తారు.

రాష్ట్రపతి ఎన్నిక రాజకీయ స్వస్థత

(5 వ పేజీ తరువాయి)

తోత్సాహి అయిన పనిపై, ఆయనకు 50 వేల వోట్లు మెజారిటీ వస్తుందనుకున్నాడు. ఒక్క శ్రీ అతుల్యఘోష్ మాత్రమే డా. హుస్సేన్ లక్షవోట్ల లేదాలో గెలుస్తారు అన్నారు. పూర్వం 1966 జులైలో ప్రధాని మంత్రి స్వర్గీయ శ్రీమతి గాంధీ మాట పోటీ చేసినప్పుడు శ్రీ దేశాయ్‌కి 170 వోట్లు కన్నా ఎక్కువరావని చెప్పినప్పుడులాగానే, ఇప్పుడు గవా శ్రీ అతుల్య ఘోష్ మాట నిజమైంది. దీనిని బట్టి ఇప్పుడు ఢిల్లీలో ఒక చక్కటి వ్యాప్తిలోనికి వచ్చింది. శ్రీ ఘోష్‌కు తమ స్వంత నియోజకవర్గం అయిన బంకురాలో ఏమి జరుగుతుందో లన్న విషయంలో గణించలేకపోయిన మినహాయిస్తే, దేశంలో తక్కిన అన్ని ప్రాంతాలలోను రాజకీయ గణితం ఎట్లా వుంటుందో బ్రహ్మాండంగా తెలుసు—అని. (—స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

ఆహార ధాన్యాలపై సబ్సిడీ తగ్గించము

— కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 14:

చౌకడిపోల ద్వారా విక్రయిస్తున్న ఆహార ధాన్యాలపై ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడీని తగ్గించడంకాని, రద్దుచేయడం కాని చేయరాదని కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

కేంద్ర మంత్రివర్గంలో గత కొన్ని రోజులుగా ఈ సమస్యపై జరుగుతున్న చర్చలలో "యథాస్థితిని" కొనసాగించజేయాలన్న సూచనలు కొనసాగినా, అధికార నిర్ణయం నేటి ఉదయం జరిగింది.

ఆహార ధాన్యాల సబ్సిడీ కింద ప్రస్తుతం సాలుకు 119 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఖర్చు అవుతున్నది. దీనిని 49 కోట్ల రూపాయలకు తగ్గించాలన్న ప్రతిపాదన ఒకటి కేంద్ర మంత్రివర్గ పరిశీలనకు వచ్చింది. హెచ్చు ధరలవల్ల ప్రజలు ఇప్పటికే బాధలు అనుభవిస్తున్నందున ఇప్పుడు సబ్సిడీ తగ్గించడం మంచిది కాదన్న అభిప్రాయానికి కేంద్ర మంత్రివర్గం వచ్చింది.

అయితే సబ్సిడీ కింద ఇంకా అదనపు మొత్తాలు వ్యయపరచవలసిన గట్టి నిర్ణయానికి కూడా కేంద్రం వచ్చింది. కేంద్రాన్ని ఎత్తిచేసే సబ్సిడీ మొత్తాన్ని పెంచడం ద్వారా ఆహార ధాన్యాల చౌకడిపోలో అమ్మజూపే ధరలు తగ్గించాలని కొన్ని కాంగ్రెసేతర ప్రభుత్వాలు చేస్తున్న ప్రతిపాదన, కేంద్ర మంత్రివర్గం ఇప్పుడు చేసిన నిర్ణయానికి ప్రత్యేకత వున్నది.

కేంద్ర బడ్జెట్టు మొత్తం మీద 350 కోట్ల రూపాయల లోటు పుట్టిందున కేంద్రం సబ్సిడీ కింద ఇంకా హెచ్చు మొత్తాన్ని ఖర్చు చేయలేదని లఘజ్ఞపర్గాలు వివరిస్తున్నవి.

పశ్చిమబెంగాల్ మంత్రి అస్వస్థత

కలకత్తా, మే 13—పశ్చిమ బెంగాల్ ప్రణాళిక మంత్రి శ్రీ జహంగీర్ కబీర్‌కు నేటి ఉదయం గుండె జబ్బు వచ్చింది. వారాలలో రక్తం గడ్డకట్టినట్లు డాక్టరు చెప్పారు. నేటి ఉదయం ఆయన సంతోషంగా వుందని చెప్పారట. ఆ తర్వాత నెమ్మదిగా కుదుటపడి, జ్వరమొస్తోందట. వైద్యులు ఆయనకు చికిత్స చేస్తున్నారు.

పూనా, మే 14:

పూనా—నాగర్ రోడ్డుపై రంజన్‌గావ్ వద్ద నిన్న జరిగిన కారు ప్రమాదంలో గాయపడిన నలుగురిలో ఇద్దరు నేటి ఉదయం ఇక్కడ ఆసుపత్రిలో మరణించారు.

ఘెరావోలను ప్రోత్సహించము

మంత్రి సుబోధ్ ముఖర్జీ వివరణ

కలకత్తా, మే 14—ఘెరావోలను విరసిస్తూ స్థానికి కార్మిక సంఘం నిర్ణయం వల్ల ఎవరికీ ప్రయోజనంలేదని పశ్చిమ బెంగాల్ కార్మిక మంత్రి శ్రీ సుబోధ్ ముఖర్జీ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఘెరావో యజమానులకు కార్మికులకు సంబంధించిన సమస్య అని ఆయన అన్నారు. తమ న్యాయ సమ్మతమైన కోర్కెలు పరిష్కరించలేదని కార్మికులు భావిస్తే వారు ఆందోళన చేయవచ్చు. ఆందోళన ఏ విధంగా ఉండాలన్నది తాము నిర్ణయించుకుంటారు. ఘెరావోను ప్రభుత్వం ప్రోత్సహించదన్నారు. న్యాయమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమంతో పోలీసులు జోక్యం కల్పించుకోరని ఢిల్లీ సమావేశంలో తాము తీసుకున్న వైఖరి ఇది అని ఆయన అన్నారు.

సౌరాష్ట్ర ప్రయోజనాలను గుజరాత్ శ్రేయస్సుదృష్టిలోపెట్టుకుని భావనగర్‌లో విశ్వవిద్యాలయం కేంద్రం పెట్టాలన్న కోరికను ఉపసంహరించుకోవలసిందని, వారు భావనగర్‌జిల్లా నాయకులకు విజ్ఞప్తి చేశారు.

(యు. ఎన్. ఐ.)

అందరు బుక్ సెల్లర్సుకు

నేటినుండి రాయలసీమ నిండా బుక్ సెల్లర్సు అందరి సౌకర్యార్థమ్ మా 'శ్రీ గిరిజా గైడ్సు' ఈ క్రింది స్థానాలు సెంటర్లు (నెల్లూరు, కడప)లో హోల్‌సేల్ రేట్లకు మా స్వంత సేల్స్‌మన్ ద్వారా అమ్మబడును.

ఈ సదవకాశమును మా కాతాదారులు. ఇతర బుక్ సెల్లర్సు వినియోగించుకొన ప్రార్థన.

నెల్లూరు: రామారావు పిళ్ళ, (పాలిటెక్నిక్ కాంపౌండ్ ఎదురుగా)

కడప: వర్మా బుక్స్.

శ్రీ గిరిజావాణి పబ్లిషర్స్, విజయవాడ-1.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad Phone: Vijayawada: 5667 & 5226.

సంతోష సమయములలో ధరించుటకు

ప్యారెగాన్

ఎల్‌పార్

ELPAR®

everest/509/PTM

... పుట్టినరోజుల వంటి సంతోష సమయములు

ఎల్‌పార్ దుస్తులను ధరిస్తే ఏ సమయమైన ఎక్కువ ఆనందముగా, సరదాగా ఉంటుంది. ఎందుకంటె, నాణ్యమైన, మన్నికైన ఎల్‌పార్ దుస్తులు వాలకాలము కొత్త వాటివలె కనిపిస్తాయి! ఎల్‌పార్ బట్టతో కుట్టించుకొన్న సూటు లేక బుషర్టు, జోడోపురి లేక సల్వార్ కమీజు చూడ ముచ్చట వేస్తూ ఉంటాయి! ఎల్‌పార్ చీరలు, ప్రాంటు, బ్లౌజులు మొదలైన దుస్తులు బట్టలు కూడ ఉన్నాయి. వీటిని ధరించి సంతోష సమయములలోని ఆనందమును అధికము చేసుకోండి! వీటిని మిన్నా పెద్దా అందరికీ బహుమానముగా యిస్తే పుచ్చుకొన్నవారు కూడ ఎంతో సంబరపడతారు.

ఎల్‌పార్—సింథెటిక్ ఫైబర్ బట్టలలో ఒక సూతన ప్రపంచము

ప్యారెగాన్ జెన్సైర్ మిల్స్, వర్లీ, బొంబాయి 18.